# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 13, మార్చి 2025 | 16 పేజీలు


## అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి



16లో.. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష




# బయటపడుతున్న క్రిప్టో మోసాలు

2 లో..

- పనిచేయని యూనిట్ మెట, మెటా పండు యాప్‌లు
- జిల్లాలో 2 వేల కోట్ల పైనే క్రిప్టో వ్యాపారం
- లక్షకు రోజుకు 2 వేలు ఇస్తామని మాయ మాటలు
- విదేశీ టూర్లతో మభ్యపెట్టిన వైనం
- పెట్టుబడులు పెట్టిన ఉద్యోగులు నిరుద్యోగులు, సామాన్య ప్రజలు
- రోడ్డున పడ్డ వేల మంది బాధితులు
- బాధితులకు డబ్బులు ఇస్తామంటూ మభ్యపెడుతున్న నిర్వాహకులు
- ఐదు నెలల గడిచిన బాధితులకు డబ్బులు ఇవ్వని వైనం
- నిర్వాహకుడు ఇంటిముందు బాధితులు ఆందోళన
- ఓ హోటల్ కు పిలిపించుకొని బాధితులతో బేసారాలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** లక్షలు పెట్టుబడి పెడితే కోట్లలో సంపాదించవచ్చని క్రిప్టో కరెన్సీ, మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేర్లతో ఉద్యోగులను నిరుద్యోగులను సామాన్య ప్రజలు ఈ క్రిప్టోకరెన్సీ వ్యాపారంలో పెట్టుబడులు పెట్టించి మోసం చేశారని బాధితులు లబోదిబోమంటున్నారు. జగిత్యాల జిల్లాలో గత మూడు సంవత్సరాల క్రితం మొదలైన క్రిప్టో కరెన్సీ, ఎం ఎల్ ఎం,మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేర్లతో , యూనిట్ మెటా, మెటా పండు, అనే యాపుల లో పెట్టుబడులు పెడితే ఎక్కువ సంపాదించుకోవచ్చు అని మాయ మాటలతో అనేకమందితో పెట్టుబడులు పెట్టించారు. లక్ష రూపాయలు పెడితే రోజు రెండు వేల రూపాయలు ఇస్తామని మరి కొంతమందిని తో పెట్టుబడులు పెట్టిస్తే విదేశీ టూర్లు ఉంటాయని తెలపడంతో అనేకమంది పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చి లక్షలు, కోట్లలో డబ్బులు పెట్టారు. యూనిటీ మెటా , మెటా పండు యాపుల లో పెట్టుబడులు పెడితే కోట్లు సంపాదిస్తారని అంతే కాకుండా విదేశీ టూర్లు దుబాయ్ సింగపూర్ మలేషియా తదితర ప్రాంతాలకు టూర్లు తీసుకెళ్లడం జరుగుతుందని తెలపడంతో వేలమంది లక్షలు ,కోట్లలో పెట్టుబడులు పెట్టారు.

## పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి



16లో..

**కరీంనగర్,ప్రభాతవార్త:**
విద్యార్థులు శ్రద్ధతో చదివి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలాజీ సేవాసమితి ఆధ్వ ర్యంలో కరీంనగర్ లోని 20 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 700 మంది పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ సంస్థ సేవలు అభినందనీ యమన్నారు.



16లో..

## అర్హులందరూ ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**తంగళ్లపల్లి, మార్చి 12, ప్రభాతవార్త:**
జిల్లాలోని అర్హులందరూ ఎల్ ఆర్ ఎస్ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. తంగళ్లపల్లి మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రజాపాలన కౌంటర్ ను పరిశీలించి, ఎన్ని అప్లికేషన్లు వచ్చాయి? వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీ ఫైబర్ సర్వర్ రూం ను పరిశీలించి, మండలంలో ఇంటి, ఇతర పన్నుల వసూలు పై ఆరా తీశారు. మండలంలో భూముల క్రమబద్ధీకరణకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ? వాటి లో ఎన్ని అప్రూవ్ అయ్యాయని ఎంపీడీఓ లక్ష్మీనారాయణను ఆరా తీయగా..

- పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి
- విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

# బయటపడుతున్న క్రిప్టో మోసాలు

మొదటి పేజీ తరువాయి..

నిర్వాహకుల మాటలకు ఉద్యోగులు ఉపాధ్యాయులు పోలీసులు, రెవెన్యూ శాఖ ఉద్యోగులు, నిరుద్యోగులు మహిళలు మహిళా సంఘాల వాళ్ళు సామాన్య ప్రజలు కూడా మల్టీ లెవెల్ మార్కెటింగ్ లో పెట్టుబడులు పెట్టారు. వీరు డబ్బులు పెట్టడమే కాకుండా వీరితోపాటు వారి మిత్రులను బంధువులను , తెలిసినవాళ్లు అనేక మందితో పెట్టుబడులు పుట్టించారు. దీంతో వీరు వన్ స్టార్ టూ స్టార్ త్రీ స్టార్ , ఇలా సేవన్ స్టార్ వరకు వెళ్లడం లక్షలలో కొందరు సంపాదిస్తే కోట్లలో మరికొందరు సంపాదించుకున్నారు.

ఇలా వీరు పెట్టిన డబ్బులు సుమారు రెండు సంవత్సరాల వరకు యాప్ల సక్రమంగా నిర్వహించిన అనంతరం, ముందు డబ్బులు పెట్టిన వారికి కొందరికి డబ్బులు రాగా అవే డబ్బులు మళ్ళీ అందులో పెట్టడం కొత్తవారిని నియమించడం వారిని విదేశీ టూర్లు తీసుకెళ్లడం కొందరు అప్పులు తెచ్చి భూములు అమ్ముకొని ఇల్లు కుదవ పెట్టి ఐదు నుండి పది పైసలకు అప్పులు తెచ్చి ఈ వ్యాపారాలు పెట్టుబడులు పెట్టి నారు. ఇందులో మొదలు డబ్బులు పెట్టిన వారు కోట్లలో సంపాదించుకోగా చివరలో డబ్బులు పెట్టిన వారు తీవ్రంగా నష్టపోయి రోడ్డున పడ్డారు.

కాగా యూనిట్ మెటా వ్యాపారం నిర్వహించిన కొందరు నవంబర్లో ఈ ఆప్ లో డబ్బులు రాకపోవడం ఓ పెన్ అయినా నలబడకపోవడంతో డబ్బులు పెట్టిన బాధితులు నిర్వహకులను సంప్రదించడంతో వారు హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు వెళ్లి ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసుకున్నారని బాధితులు పేర్కొంటున్నారు. మళ్లీ యూనిట్ మెటా యాప్ మొదలవుతుందని పెట్టుబడి పెట్టిన వారు అధైర్య పడవద్దు అని నిర్వహణ తెలుపడం మే మాసంలో మళ్లీ ప్రారంభమైతదని బాధితుల కు తెలపడం వారి ఆగ్రహాన్ని తగ్గించడం కోసమేనని మళ్లీ యాప్ మొదలు అయితదో కాదోనని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అంతేకాకుండా మెటా పండు యాప్ లో సుమారు 1000 మంది కోట్లలో పెట్టుబడులు పెట్టగా మొదట సక్రమంగా నడిచినప్పటికీ ఆగస్టు మాసం నుండి యాప్ బంధు కావడం డబ్బులు రాకపోవడంతో బాధితులు లబోది పొమ్మంటున్నారు. ని ర్వహులు మాత్రం నెలకు వస్తది రెండునెల్లకు వస్తది అంటూ బాధితులకు మాయ మాటలు చెప్పి కాలం గడుపుతున్నారు.

ఈ మల్టీ లెవెల్ మార్కెటింగ్ సంబంధించిన నిర్వాహకులు హైదరాబాదు నుండి జగిత్యాల కు వచ్చి అనేక ప్రాంతాలలో సమావేశాలు ఏర్పాటు చేసి కోట్లలో డబ్బులు వసూలు చేసుకుని వెళ్లగా, జగిత్యాల లో కొందరు నిర్వాహకులు వారికి సపోర్టుగా ఉండి అనేక మందిన నియమించుకొని వారి దగ్గర లక్షలలో డబ్బులు తెప్పించుకొని, వారు అప్పులు చేసి పెట్టడమే కాకుండా ఇతర వ్యక్తులను ఈ క్రిప్టో కరెన్సీ వ్యాపారంలో నియమించి విదేశీ టూర్ లకు తీసుకొని వెళ్లి కోట్లలో పెట్టుబడులు పెట్టించుకున్నారు. కాదా ఈ మెట పండు యాప్ ఆగస్టులో బందు కాగా డబ్బులు పెట్టిన బాధితులు మీరు వాహనాను సంప్రదించగా వారానికి ఓపెన్ అయితది నెలకు ఓపెన్ అయితది సాఫ్ట్వేర్ అప్గ్రేడ్ చేస్తున్నాం పెద్ద మొత్తంలో మొదలుపెట్టడం జరుగుతుందని మాయ మాటలు చెబుతూ కొన్ని నెలలు మభ్యపెట్టారు.

కొందరు బాధితులు అనేకమార్లు జగిత్యాలకు చేరుకొని డబ్బులు పెట్టించిన నిర్వహణ వద్దకు వచ్చి డబ్బులు విషయమై సంప్రదించగా రేపిస్తాం కొద్ది రోజుల కు ఇస్తామని వాయిదాలు పెడుతూ పంపించడం జరిగింది. ఓపిక నశించిన కొడిమ్యాల మండలం చెందిన పలువురు బాధితులు బుధవారం జగిత్యాల చేరుకుని బైపాస్ ప్రాంతంలో మెటా పండు నిర్వహించిన వ్యక్తి ఇంటి ముందర మా డబ్బులు మాకు కావాలని నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న నిర్వహణ 100 కు కాల్ చేయడంతో పోలీసులు ప్రాంతానికి చేరుకొగా విషయం తెలపాలని పేర్కొనగా మేము కొడిమ్యల మండలం నుండి వచ్చామని 15 మందిని 70 లక్షల వరకు పెట్టుబడులు పెట్టామని మా డబ్బులు మాకు ఇప్పించాలని పేర్కొన్నారు. విషయం నిర్వాకుడికి తెలపడంతో ఒక హోటల్ వద్దకు బాధితులను రమ్మని డబ్బులు విషయమై బేరాసరాలు చేయగా మా డబ్బులు మాకు ఇవ్వమని బాధితులు పేర్కొన్నారు. డబ్బులు మా దగ్గర లేవని క్రిప్టో కరెన్సీ లోనే పెట్టుబడులు పెట్టామని అసలు నిర్వహణ ను అడుగుతామని కొద్ది రోజులు సమయం కావాలని తెలపడంతో బాధితులు మాకు అంత అవసరం లేదు డబ్బులు కావాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరే కాకుండా అనేక మంది బాధితులు క్రిప్టో కరెన్సీ మల్టీ లెవెల్ మార్కెటింగ్, మెటా పండు , యూనిటి మేటా, తదితర యాప్ లలో పెట్టుబడులు పెట్టించిన నిర్వాహల వద్దకు ప్రతిరోజు అనేక మంది బాధితులు వస్తుండగా డబ్బులు రేపు ఇస్తాం మాపిస్తామంటూ వాయిదాలు పెడుతూ బాధితులను మభ్యపెడుతూ కాలం విన్నదీస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరి మాయమాటలకు డబ్బులు అప్పులు తెచ్చామని ఇండ్లు, భూములు, కుదువ పెట్టామని మేము పెట్టిన డబ్బులు మాకు రాకపోతే ఆత్మహత్యలే శరణ్యమని మా డబ్బులు మాకు ఇప్పించాలని పలువురు బాధితులు వేడుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ క్రిక్టో కరెన్సీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ వ్యాపారాలను నడిపించే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ మెటా పండు, యూనిట్ మేట యాప్లలో పెట్టుబడులు పెట్టిన నిరుద్యోగులు సామాన్య ప్రజలను అప్పులు చేసి డబ్బులు ఈ వ్యాపారాలలో పెట్టారని బాధితులకు డబ్బులు ఇప్పించాలని పలువురు కోరుతున్నారు

## ఉపాధ్యాయుడి కుటుంబానికి పి ఆర్ టి యు టీ ఎస్ సంఘం చేయూత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పి ఆర్ టి యు టీ ఎస్ సంఘ క్రియాశీల సభ్యులు అబ్దుల్ ముజీబ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)కోరుట్ల (స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రం) తేదీ 26/02/2025 బుధ వారం రోజున అనారోగ్యంతో మరణించగా, పి ఆర్ టి యు టీ ఎస్ సంఘ బాధ్యతగా వారి కుటుంబానికి ఈ రోజు ఒక లక్ష రూపాయలు (..1,00,000) చెక్కును అందచేసిన పి ఆర్ టి యు టీ ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ వాజిద్ జక్కుల నవీన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుధీర్ మహేష్ అడ్లగట్ట శ్రీనివాస్ ధరందీప్ సైఫుద్దీన్ , యూసుఫ్ అలీ ఆంజనేయులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను మండల కేంద్రములో బుధవారం ఘనంగా నిర్వహించారు. రామాయణాన్ని సంస్కృతం లో నుంచి తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని మండల శాలివాహన సంఘం అధ్యక్షుడు మూడపల్లి అశోక్ అన్నారు. మొల్లమాంబ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాలివాహన సంఘం ఉపాధ్యక్షుడు మూడపల్లి వంశీ, జిల్లా నాయకులు చిమ్మనగొట్టు శేఖర్, హరీష్, అనిల్, చింటు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా దారి మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాన

**- ఘనంగా ప్రత్యేక పూజలు - అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి సందరెల్లి గ్రామ సమీపాన నూతనంగా ఏర్పాటు చేసిన దారి మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన బుధవారం వైభవోపేతంగా నిర్వహించారు. ముందుగా దారి మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించిన పూజారులు మైసమ్మ తల్లి అమ్మవారికి ఏర్పాటు చేసిన ఆలయంలో విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో బిజెపి రాష్ట్ర నాయకుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్, ఆయన సతీమణి వాణి, మాజీ సర్పంచ్ బండారి సుధాకర్, భక్తులు నారోజు శ్రీనివాస్, నారోజు రమేష్, పెట్టెం శంకర్, పోలోజు నందన్ కుమార్‌తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా లాజ హవన హోమం

చందుర్తి మార్చి 12 ప్రభాతవార్త:

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో జరుగుతున్న అధ్యయన బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి కళ్యాణ కార్యక్రమంలో భాగంగా లాజ హవన హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఆలయ ప్రధాన అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఆలయంలో దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం అష్టదిక్ బలిహారం కార్యక్రమాన్ని నిర్వహించారు, భక్తులకు తీర్థ ప్రసాదలను అందజేశారు. గురువారం ఆలయంలో సుదర్శన హోమం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అర్చకులు శ్రీకాంతాచారి తెలిపారు.

## ఓదెలలో సమీక్ష సమావేశం నిర్వహించిన డిపిఓ

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో నెలకొన్న సమస్యలు మరియు పరిపాలన నిర్వహణ తీరుపై బుధవారం జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య పంచాయతీ కార్యదర్శులు మరియు కంప్యూటర్ ఆపరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఇందులో భాగంగా శానిటేషన్ స్పెషల్ డ్రైవ్, డిఎస్ఆర్ ఎంట్రీ, ఇంటి పన్ను, ఎల్లారెస్ ఫీజు, ఉపాధి హామీ పనుల నిర్వహణ అలాగే ఇతర అంశములపై పూర్తి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ షబ్బీర్ పాష, వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## కనగర్తిలో మహిళా దినోత్సవ వేడుకలు

ఓదెల ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏపీఎం లతా మంగేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పంచాయతీ కార్యదర్శి ముత్యాల సందీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, సంపూర్ణ మహిళా సాధికారత దిశగా అడుగులు వేయాలని సూచించారు. అనంతరం కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముత్యాల సందీప్ ను ఏపీఎం మరియు వివోఏ లు మహిళా సంఘ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ ,సరోజన ,పెరిక జ్యోతి, రజియా, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేత

జగిత్యాల జిల్లా అర్ టి ఏ మెంబర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో రవాణా శాఖ కార్యాలయము నిర్మాణమునకు అనువైన ప్రభుత్వ స్థలము కేటాయించగలరని కోరుతూ, కార్యాలయ సిబ్బందికి విధి నిర్వహణలో ఏర్పడుతున్న ఇబ్బందులు తదితర సమస్యల పరిష్కారనిమిత్తం జగిత్యాల జిల్లా కేంద్రంలో 10 ఎకరాలు (ఏ టి ఎస్ ఆటోమేటిక్ టెస్టింగ్ ఫిట్నెస్ స్టేషన్, సైంటిఫిక్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్, ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ వెహికల్ సీజర్ యార్డ్ లకు స్థలం కేటాయించాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు జగిత్యాల జిల్లా అర్ టి ఏ మెంబర్ కమటాల శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో నాయకులు ఆడువల లక్ష్మణ్,గంగాధర్,పాల్గొన్నారు.


## కొలనూరు లో రైళ్ల హాల్టింగుకు ఎంపీ కృషి చేయాలి

ఓదెల ప్రభాతవార్త :

ఓదెల మండలంలోని కొలనూరు గేటు సమీపంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో విలేఖల సమావేశం ఏర్పాటు చేశారు కాజీపేట రామగుండం రైలు మార్గంలోని నాలుగు మండలాలకు ప్రధాన నిలయమైన కొలనూరు రైల్వే స్టేషన్ లో పలు రైళ్ళను హాల్టింకు కృషి చేయాలని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణకు పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుడు గుండేటి ఐలయ్య యాదవ్ విన్నవించుకున్నారు ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా శ్రీరాంపూర్ పెద్దపల్లి సుల్తానాబాద్ ఓదెల మండలాలకు పురాతనమైన అతిపెద్ద రైల్వే స్టేషన్ లో ప్రధాన రైళ్లు ఆగుదల లెకపోవడం బాధాకరమని నిత్యం ఎంతోమంది ప్రయాణికులకు సౌకర్యంగా ఉండే కొలనూరు రైల్వే స్టేషన్ లో అజ్నిని ప్యాసింజర్ తో పాటు కాగజ్నగర్,తిరుపతి సూపర్ఫాస్ట్ రైళ్లను నిలుపుదల చేయుటకు పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ చోరువా చూపాలని, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే విజయరమణ రావు లు తమ సహకారం అందించాలని ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ కోరారు గతంలో అజిని ప్యాసింజరు కొలనూరు రైల్వేస్టేషన్లో హాల్టింగ్ ఉండేదని ప్రస్తుతం అది లేకపోవడం ఈ ప్రాంత ప్రయాణికులకు ఎంతో అసౌకర్యంగా కలుగుతుందని ఆయన వాపోయారు. ఎన్నో గ్రామాలకు ప్రధాన నిలయంగా ఉన్న కొలనూరు రైల్వే స్టేషన్లో పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ ప్రత్యేక శ్రద్ధ వంచి రైళ్ల నిలుపుదల చేయుటకు కృషి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమం లో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, ఎస్పీ రాజయ్య, బండారి చంద్రయ్య, గుడి సుధాకర్ రెడ్డి, సాత్తూరి రాజేశం, మాటూరి ఎల్లయ్య, అజయ్, లక్షయ్య, ముక్కిస మల్లారెడ్డి, తోట గట్టన్నా, శంకర్, కనుకరెడ్డి, గోపాల కృష్ణ తదితర నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ముత్తారం యువకునికి గ్రూప్ 2లో 143వ ర్యాంక్

ముత్తారం, ప్రభాతవార్త.



గ్రూప్ 2 ఫలితాల్లో ముత్తారం మండలం సీతంపల్లి గ్రామానికి చెందిన గంట రాజాగౌడ్ కుమారుడు గంట మహేష్ గౌడ్ 143వ ర్యాంక్ సాధించాడు. గతంలో గ్రూప్ 4 ఫలితాలలో విజయం సాధించి ప్రస్తుతం పెద్దపల్లి కలెక్టరేట్‌లో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహేష్ గౌడ్ తాజాగా గ్రూప్ 2 ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 143వ ర్యాంక్ సాధించారు. జెఎన్‌టియు కళాశాలలో మైనింగ్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన మహేష్ గౌడ్ ఇంటర్మీడియట్ విద్యను మంథనిలోని చైతన్య జూనియర్ కళాశాలలో పూర్తి చేసి జిల్లాలో ప్రథమ స్థానం సాధించాడు. గతంలో గ్రూప్ 4 ఫలితాల్లో విజయం సాధించిన మహేష్ గౌడ్ పట్టువదలకుండా గ్రూప్ 2 ఫలితాల్లో కూడా మంచి ప్రతిభ చాటారు. అయితే తాను ఎప్పటికైనా సివిల్స్ సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. గ్రూప్ 2 ఫలితాల్లో 143వ ర్యాంక్ సాధించిన మహేష్ గౌడ్‌కు డిప్యూటీ తహశీల్దార్ పోస్టు కానీ, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టు గానీ లభించే అవకాశం ఉంది. గ్రూప్ 2 ఫలితాల్లో 143వ ర్యాంక్ సాధించిన మహేష్‌ను మండల ప్రజలు అభినందించారు.

# పదిహేను నెలల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలి

**- బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ**

వేములవాడ, ప్రభాతవార్త.



గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏంటో తెలిపేందుకు తాను సిద్ధమని, గత 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినర్సింహా రావు అన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సాయంతో నియోజక వర్గంలోని సాగునీటి ప్రాజెక్ట్‌ల నిర్మాణం, వాటి ప్రస్తుత పరిస్థితిని క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ చరిత్రలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఏ ఒక్క ప్రాజెక్ట్ పూర్తి కాలేదని, 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టాక సిఎం కెసిఆర్ నాయకత్వంలో జిల్లాలో అప్పర్ మానేరు, మిడ్ మానేరు, లోయర్ మానేరులను పునరుద్ధరించి, ఒక్క ప్రాజెక్ట్ కింద లక్ష ఎకరాలకు నీరు అందించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 40 కిలోమీటర్ల మానేరు, 27 కిలోమీటర్ల మూలవాగులపై 24 చెక్ డ్యాంలు కట్టి కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దారని అన్నారు. 2006లో ప్రారంభమైన మిడ్ మానేరును కాంగ్రెస్ పార్టీ పెండింగ్‌లో పెడితే కెసిఆర్ నాయకత్వంలో రూ.1500కోట్ల పైచిలుకు నిధులతో ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసి సాగునీరు అందించిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందని అన్నారు. అసత్య ప్రచారాలు మానుకొని నియోజక వర్గంలోని ప్రధాన సాగునీటి రంగంలోని కలికోట సూరమ్మ చెరువు, మల్కపేట రిజర్వాయర్, అప్పర్ మానేరుల పెండింగ్ పనులన్ని పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని, రాజన్న ఆలయం అభివృద్ధి చేయాలని, మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌లను కోరుతున్నట్లు తెలిపారు. చిల్లర రాజకీయాలు, బిఆర్ఎస్‌ను బదునాం చేయడం మానుకొని ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీటి సమస్యలు తీర్చితే కాంగ్రెస్ నాయకులకు ఘనంగా సన్మానం చేస్తామని చెప్పారు. చెప్పిన పనులన్ని కాగితాలకే పరిమితం చేయకుండా పూర్తి చేసేలా శ్వేతపత్రం విడుదల చేయాలని, పనులన్ని చేయకపోతే ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల్లోకి వెళ్లి వారిలో చైతన్యం తీసుకు వచ్చి ప్రశ్నించేలా చేస్తామని హెచ్చరించారు.

## 54 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలోని సిద్ధపల్లి గ్రామంలో అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని తరలించడానికి సిద్ధంగా ఉన్న 54 క్వింటాళ్ల బియ్యాన్ని బుధవారం పోలీసులు పట్టుకున్నారు. రేషన్ బియ్యం అక్రమంగా నిలువ చేశారని సమాచారం మేరకు మంథని పోలీసులు సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ సిద్ధపల్లి గ్రామంలో ఒక ఇంట్లో తనిఖీ చేయగా 106 ప్లాస్టిక్ సంచులలో 54.40 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రజా పంపిణీ బియ్యాన్ని అక్రమంగా నిలువచేసిన ఎండి,రియాజ్ తో పాటు సిద్ధపల్లి గ్రామానికి చెందిన మరో వ్యక్తిని విచారించగా తాము రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి మహారాష్ట్రకు ఎక్కువ ధరకు అమ్ముతున్నామని తెలిపా రని పోలీసులు తెలిపారు. రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు మంథని ఎస్ఐ డి,రమేష్ తెలిపారు.

## జీవితంపై విరక్తి చెందిన ఆత్మహత్య

ముత్తారం, ప్రభాతవార్త.

అనారోగ్యం కారణాలతో జీవితంపై విరక్తి చెంది ముత్తారం మండలం రామక్రిష్ణాపూర్ (ఇప్పలపల్లి) గ్రామానికి చెందిన చొప్పరి శ్రీనివాస్ (48) బుధవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత మ్రహత్య చేసుకున్నాడని ముత్తారం ఎస్ఐ నరేష్ తెలిపారు. ఈ నెల 11న శ్రీనివాస్ భార్య ఊరికి వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇనుప రేకుల పైపుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. మృతుడు అనారోగ ్య కారణలతో బాధ పడుతూ అప్పుడప్పుడు కూలీ పనులకు వెళ్తూ వచ్చిన డబ్బులతో మద్యం సేవించేవాడని, అంతేగాకుండా మతిస్థిమితం కూడా ఉండేదని కాదని, ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు వివరించారు. మృతుని భార్య చొప్పరిరాజేశ్వరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రాజన్న ఆలయంలో వైభవంగా కామదహనం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం కామదహనం వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రదోష పూజా అనంతరం దేవాలయం వెనుక భాగంలో పిడకలు పేర్చి కాముని ప్రతిమను చేసి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛరణల మధ్య కామ దహనం వైభవంగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని శైవక్షేత్రాలలో మహాశివరాత్రి పర్వదినం రోజున శివకల్యాణం నిర్వహిస్తే వేములవాడలో మాత్రం కామదహనం అనంతరం శివ కల్యాణం చేయడం అనాది నుంచి ఆనవాయితీగా వస్తోంది. బుధవారం నుంచి మూడు రోజుల పాటు ఆలయ కల్యాణ మండపంలో డొలోత్సవం, త్రిరాత్రి ఉత్సవలు నిర్వహిస్తారు. ఈ నెల 16 నుంచి ఐదు రోజుల పాటు రాజన్న ఆలయంలో శివ కల్యాణ వేడుకలు జరుగనున్నాయి.

## గీతా కార్మికుడికి గాయాలు

ప్రభాత వార్త – బీర్‌పూర్:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రం లోని గొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్ గీత కార్మికుడు.ప్రతీ రోజూ చెట్లు ఎక్కుతు కల్లు తీయడం ద్వార జీవనోపాధి పొందేవాడు.ప్రతీ రోజూ లాగే బుదవారం రోజూ కూడ కల్లుతీయడానికి తాటీ చెట్టు ఎక్కగా పై నుండి మోకు తెగడం తో ప్రమాద వశాత్తు చెట్టు మధ్య నుండి కింద పడటం తో తీవ్ర గాయాలు అయ్యాయని, చెట్టు పైనుండీ పడటాన్ని గమనించిన తోటి వారు వెను వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి కి చికిత్స నిమిత్తం తరలించినట్టు వారి పెద్ద గౌడు వివరాలు తెలియజేశారు. గాద పాలన శ్రీనివాస్, జగిత్యాల ప్రభుత్వా సుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

## బర్రెల షెడ్డు లో మంటలు చిలరేగి పాడి బర్రెలకు గాయాలు

ముస్తాబాద్ మార్చ్ 12 (ప్రభాత వార్త):

ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో పాడి రైతు కిరల్ల వెంకటేష్ . బర్రెల షెడ్డు లో ప్రమాదవశాత్తు మంటలు చిలరేగి షెడ్డులో మూడు పాడి బర్రెలు దొడ్డి సగం వరకు కాలడంతో రైతు తండ్రి రాజయ్య బర్రెల షెడ్డు వద్ద ఉండడంతో షెడ్డులో బర్రెలను కాపాడి చుట్టుపక్క రైతులు గ్రామస్తులు వచ్చి మంటలు ఆర్పగా అప్పటికే షెడ్డు పూర్తిగా కాలిపోయింది. కాలిన బర్రెలకు కరీంనగర్ డైరీ అత్యవసర వైద్య అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకొని పూర్తిగా కాలిన బర్రెలకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.సందర్భంగా రైతు వెంకటేష్ మాట్లాడుతూ ఉదయం షెడ్డు వద్దకు వచ్చి వాటికి నీళ్లు పెట్టి వెళ్లి వచ్చేసరికి బర్రెల షెడ్ పూర్తి కాలిపోయిందని దాంట్లో ఉన్న వస్తువులు మిషిన్లు దానా సంచులు సగం వరకు బర్రెలు గాయాలతో కాలాయని ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అలాగే పాడి రైతులు ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## 16న సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం

వేములవాడ, ప్రభాతవార్త.



ఈ నెల 16న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని భవానీ పంక్షన్ హాల్‌లో సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ తెలిపారు. బుధవారం వేములవాడలోని పార్టీ కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరవుతారని తెలిపారు. విస్తృత స్థాయి సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి మల్లారెడ్డి, జవ్వాజి విమల, జిల్లా కమిటీ సభ్యులు ముక్తికాంత అశోక్, మల్లారపు ప్రశాంత్, రామంచ అశోక్, చిలుక బాబు, పరశురాం, నగేష్ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## చికిత్స పొందుతూ ఒకరు మృతి

పెగడపల్లి, ప్రభాతవార్త:



ఈనెల 10 న బతికపల్లి గ్రామంలో జరిగిన కారు ప్రమాదంలో గాయపడ్డ సయ్యద్ సర్వర్ పాషా (55) చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడని, కారు ప్రమాదంలో గాయపడ్డ మరో వ్యక్తి జాకీర్ పాషా పరిస్థితి విషమంగా ఉందని పెగడపల్లి ఎస్సై రవి కిరణ్ తెలిపినారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

ఎండపల్లి,ప్రభాతవార్త:



అడవి పందుల గుంపు అడ్డు రావడంతో ప్రమాదవ శాత్తు ద్విచక్ర వాహనం పై కింద పడి రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని కొండాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది,ఎస్సై ఉమా సాగర్ కథనం మేరకు కొండాపూర్ గ్రామానికి చెందిన సంగ శ్రీనివాస్ (46) రోజు వారి లాగే ఉదయాన్నే గ్రామ శివారు లో ఉన్న పొలానికి నీళ్ళు పెట్టడానికి తన ఇంటి నుండి ద్వి చక్ర వాహనం పై బయలు దేరి , తిరిగి వస్తున్న క్రమంలో మార్గం మధ్యలో అడవి పందుల గుంపు అకస్మాత్తుగా వచ్చి ద్వి చక్ర వాహనానికి బలంగా తగలడంతో రోడ్డు పై పడి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు,మృతుని కుమారుడు విష్ణు వర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మృతుని స్వగ్రామం ముత్తునూర్ కాగా కొండాపూర్ కు ఇల్లరికం రావడం,వ్యక్తి మృతి చెందడంతో స్వగ్రామంలో కూడా విషాద ఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

## మంత్రి దృష్టికి గిరిజన సమస్యలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



ఈనెల 11 న ఢిల్లీలో జరిగిన వికసీత్ భారత్ నేషనల్ యూత్ పార్లమెంట్ లో జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన ఏబీవీపీ నాయకులు గుర్రాల సందీప్ తెలంగాణ తరుపున రిప్రెసెంట్ చేస్తూ తెలంగాణలోని గిరిజనులు ఎదురుకొంటున్న సమస్యలను కేంద్ర గిరిజన సహాయ శాఖ మంత్రి దుర్గాదాస్ ఉయ్కే దృష్టికి తీసుకెళ్లారు. యూత్ పార్లమెంట్ లో ప్రసంగిస్తూ భారత దేశం ఒక విబిన్నా సంస్కృతి సంప్రదాయల దేశమని ఇందులో గిరిజనులు ప్రత్యేకమైన స్థానాని కలిగి ఉన్నారని అన్నారు.గిరిజనులు అనేక వందల సంవత్సరాలుగా సహజ వనరుల మధ్య జీవిస్తూ వారి ప్రత్యేక సంస్కృతి ఆచారాలు బాషాలను పోసించుకుంటున్నారాని అన్నారు. దేశానికీ స్వతంత్ర వచ్చి 75 ఏళ్ళు గడుస్తున్న నేటికీ కనీస సౌకర్యాలు లేకపోవడం దారుణమన్నారు.. నేటికీ గిరిజన ప్రాంతంలో అనేక చోట్ల తాగటానికి మంచి నీళ్లు కరెంటు రోడ్డు లాంటి కనీస సౌకర్యలు లేవని వివరించారు.ప్రభుత్వం ఇవేమి పట్టించు కోకుండా గిరిజనులు హక్కులు చట్టాలను కాలరాస్తూ ఆదివాసుల మనుగడకే ముప్పు కలిగే కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు.కనీస సౌకర్యాలు లేకుండా గిరిజన ప్రాంతంలో కళాశాలలు పాఠశాలలు ఉన్నాయని వాటిని మొరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా కృషి చెయ్యాలని , ఐటీడీఏ ద్వారా ఉన్నత విద్యను అభ్యాసిస్తున్న గిరిజన విద్యార్థులకు లోన్స్ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి స్పందించి గిరిజనుల అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

## మాజీ సర్పంచుల అరెస్టు

చందుర్తి, మార్చి. 12 ప్రభాత వార్త:

తాజా మాజీ సర్పంచులు అసెంబ్లీ ని ముట్టడిస్తారనే ముందస్తు సమాచారంతో చందుర్తి పోలీసులు బుధవారం తెల్లవారుజామున మాజీ సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాదాపు రెండు గంటల పాటు అదుపులో ఉంచుకొని వదిలిపెట్టారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షుడు దుమ్మ అంజయ్య మాట్లాడుతూ ప్రజాపాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం, పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు 20!! కమిషన్ తీసుకొని బిల్లులు చెల్లిస్తున్నారన్నారు. 15 నెలల ప్రభుత్వ పాలనలో లక్ష యాభై కోట్ల అప్పులు చేసిన ప్రభుత్వం, సుమారు వెయ్యి కోట్లు ఉన్న మాజీ సర్పంచ్ ల పెండింగు బిల్లులు పై కక్ష సాధింపుతో బిల్లులు ఇవ్వడం లేదన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజా సంఘాల నాయకులు, మేధావులు,వివిధ పార్టీల నాయకులు,బుద్ధి చెప్పాలన్నారు.

## భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో "చావ" చిత్ర ప్రదర్శన

కోరుట్ల, ప్రభాతవార్త



బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా. యాదగిరి బాబు, జిల్లా నాయకులు వడ్డేపల్లి శ్రీనివాసన్, సుధవేనీ మహేష్ సమక్షంలో కోరుట్ల భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులతో కలసి సంగ్రామ సమర యోధుడు, ఛత్రపతి శివాజీ మహరాజ్ తనయుడు, శంభజీ మహరాజ్ విరగాదను చావా చిత్రాన్ని బుధవారం వీక్షించారు. ఇట్టి చిత్రాన్ని అందరితో కలిసి వికించేలా కల్పించిన కోరుట్ల పట్టణ అధ్యక్షులు భింగి వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యల నవీన్, ఐలాపూర్ నివాసి ఎన్నారై నిమిషకవి నవీన్, అక్కేనపల్లి వెంకట రమణ, ఉప్పులుటి రాఘవులు, మిట్టపెల్లి రవీందర్ గార్లకు ప్రత్యేక ధన్యవదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ మరియు జిల్లా నాయకులు కార్యకర్తలు, బజరంగ్ దళ్ ఏబీవీపీ విహెచ్పి ఆర్ఎస్ఎస్ నాయకులు మరియు శిశు మందిర్ విద్యార్థులు మరియు హిందూ బంధువులు కుటుంబ సభ్యులతో సహా పాల్గొని చిత్రాన్ని వీక్షించి మహవీరుడు శ్రీ చత్రపతి శంబాజీ వీరత్వాన్ని కొనియాడారు అలాగే ప్రతి హిందూ బంధువులు ఈ చిత్రాన్ని చూడాలి చూపించాలని మాట్లాడారు

## ఘనంగా బోనాల పండగ

కథలాపూర్ (మార్చి 12 ప్రభాతవార్త)



కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో బుధవారం రోజున శ్రీ మడేలేశ్వర స్వామి ఆలయంలో రజక సంఘ సభ్యులు బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు.. డప్పుల మధ్య ఊరంతా తిరిగి బోనాలను ఊరేగింపు చేశారు. బోనాలు,నైవేద్యాలు సమర్పించి ప్రత్యేకపూజులు చేసి పంటలు బాగా పండాలని గ్రామస్తులు చల్లంగా ఉండాలని స్వామిని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో మహిళలు,రజకసంఘ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడలు ప్రారంభం.

**వాజేడు ప్రభాతవార్త** వాజేడు మండలం ఘనపురం గ్రామంలో సమ్మక్క సార్లమ్మ జాతర సందర్భంగా నాలుగు మండలాల స్థాయి వాలీబాల్



టోర్నమెంట్ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో మార్చి 12 13 తేదీలలో నిర్వహించబడే వాలీబాల్ టోర్న మెంట్ను బుధవారం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జజ్జరి దామోదర్ రావు రిబ్బన్ కటింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఏజెన్సీ లో క్రీడా కారులను ప్రోత్సాహించడం లో భాగం గారు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు కుర్సం ప్రవీణ్,శాంతకుమారి, పూనెం కృష్ణ బాబు,నిర్వహణ కమిటీ సభ్యులు ఎట్టి పవన్, బొగ్గం బాబు, చేప అర్జున్, ఎట్టి శివ, పీడీ బొత్స నర్సింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి కుటుంబానికి పిఆర్టియు టీఎస్ సంఘం చేయూత

కోరుట్ల, ప్రభాతవార్త

పిఆర్టియు టీఎస్ సంఘ క్రియాశీల సభ్యులు అబ్దుల్ ముజీబ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)కోరుట్ల (స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రం) గత నెల 26వ తేదీన అనారోగ్యంతో మరణించారు. కాగా పిఆర్టియు టీఎస్ సంఘ బాధ్యతగా వారి కుటుంబానికి రూ. 1 లక్ష



చెక్కును అందచేసిన పిఆర్టియు టీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ వాజిద్, జక్కుల నవీన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సుధీర్, మహేష్, అడ్లగట్ల శ్రీనివాస్, ధరందీప్, సైపుద్దీన్ , యూసుఫ్ అలీ, ఆంజనేయులు శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## వేములవాడలో బిఆరెస్ పార్టీ సమావేశం

మేడిపల్లి, ప్రభాతవార్త



నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు విలేకరులతో సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంల్లో బిఆరెస్ పార్టీ మేడిపల్లి మండల అధ్యక్షులు సత్తిరెడ్డి , అజిత్ రావు, మకిలి దాసు, సురేష్, ఆదిరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ప్రభాకర్, దేశవేని కృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ నిర్మాణం చేపట్టాలి

పసర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** బుధవారం సిపిఎం పార్టీ పసర గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పసరలో బస్టాండ్ నిర్మించాలని, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిట్టిబాబు, మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, 163 వ జాతీయ రహదారి పక్కన ప్రభుత్వ భూమిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బస్టాండ్ నిర్మించాలని నినాదాలు చేశారు అనంతరం సత్తిబాబు మల్లారెడ్డి మాట్లాడుతూ,పసర గ్రామం 50 గ్రామాలకు కేంద్రంగా ఉందని అన్నారు . మారుమూల గ్రామాల ప్రజలకు బస్టాండ్ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయాణికులు బస్టాండు లేకపోవడంతో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రోడ్డుపై గంటల తరబడి నిలబడాల్సి వస్తుందని అన్నారు. ఈ మధ్యకాలంలో లక్నవరం మేడారం మల్లూరు పర్యాటక కేంద్రాలకు ప్రయాణికుల రాకపోకలు బాగా పెరిగాయని అన్నారు . గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రయాణికుల సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మంత్రి సీతక్క చొరవ తీసుకొని బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారి పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆగిరెడ్డి గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు మండల కమిటీ సభ్యులు అంబాల మురళి, ఖ్యాతం సూర్యనారాయణ ,పిట్టల అరుణ్, సిరిపల్లి జీవన్, ,మంచాల కవిత, కందుల రాజేశ్వరి, శాఖ కార్యదర్శి జిట్టబోయిన రమేష్, శ్రీరామోజు సువర్ణ, గొర్ల శ్రీనివాస్, సంకినేని రాజేశ్వరి, సుష్మ, స్రవంతి, అచ్చమ్మ, కైక ,ఉదయ్, ప్రేమ్, ప్రభాకర్, మొగిలి ,తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ అందజేత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలో ప్రముఖ న్యాయవాద దంపతులు సుతారి శ్రీనివాస్ రెడ్డి స్రవంతి ఇద్దరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సుమారు 70 మంది విద్యార్థిని,విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు,పెన్సిల్స్, ఎరేజర్,రబ్బర్ కావాల్సిన వస్తువులు పంపిణీ చేయడం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని, తమ తల్లిదండ్రుల కలను నెరవేర్చాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరేశం, హెడమాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన ఎతిరాజం నరసయ్య మాతృమూర్తి ఇటీవల మర ణించారు. ఆమె కుటుంబ సభ్యులను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు, కార్యకర్తలు తదితరులున్నారు

## తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ను కలిసిన టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు పోలు రాజు

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ కు కృతజ్ఞతలు

**ములుగు, మార్చి 12, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారు ములుగు జిల్లా పర్యటన సందర్భంగా టిఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ పో గాలురాజు గారి ఆధ్వర్యంలో గవర్నర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీమతి మేడి చైతన్య, శ్రీ టి. ప్రదీప్ ఉపాధ్యక్షులు, శ్రీమతి పి .శ్రీవాణి జాయింట్ సెక్రెటరీ మరియు అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎనగందుల సునీత మరియు పంచాయతీ సెక్రటరీల ఫోరం అధ్యక్షులు శ్రీ పిట్టల రవి గారు పాల్గొన్నారు. కాగా ఈ సందర్భంగా పోలురాజు మాట్లాడుతూ తాము కోరగానే జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ స్పందించి వెంటనే మాకు గవర్నర్ ను కలిసేందుకు అను మతించినందుకు ఆయనకు సంఘపక్షనా కృతజ్ఞత తెలియజేస్తున్నట్లు పోలు రాజు పేర్కొన్నారు.



# ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకర్లదే ముఖ్య పాత్ర

### అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వ పథకాలు అమలులో బ్యాంకర్లదే ముఖ్యపాత్ర అని అదనపు కలెక్టర్ బిఎస్ లతా పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో బుధవారం జిల్లా సమన్వయ కమిటీ డి సి సి డిసెంబర్ త్రైమాసిక సమీక్షా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్ లతా వివిధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంక్ ప్రతినిధులు, ఇతర వ్యక్తులు హాజరయ్యారు. ఈసందర్భంగా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ నిర్దేశించిన రుణ లక్ష్యాలను సాధించేందుకు బ్యాంకర్లు సహకరించాలని అలాగే ప్రభుత్వ పథకాల అమలులో అలసత్వం ప్రదర్శించరాదని ఆమె అన్నారు. గత త్రైమాసికంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా జరిగిన పురోగతిని సమీక్షి చారు ఈ సమావేశంలో జిల్లా బ్యాంకింగ్ రంగ ప్రగతిని సమీక్షి ంచడంతో పాటు, ప్రాధాన్యత రంగా లకు రుణాల అందుబాటు, వార్షిక క్రెడిట్ ప్లాన్ అమలు, ..సంబంధిత అంశాలపై చర్చించారు. సమావేశం ముఖ్యాంశాలు: జిల్లా బ్యాంకింగ్ ప్రగతి.. 26 బ్యాంకుల ద్వారా 133 శాఖలు, 63 ఏటీఎంల సేవలు అందుబాటులో ఉన్నాయి. మొత్తం డిపాజిట్లు:.. ..5920.56 కోట్లు + మొత్తం రుణాలు:.. రూ 8324.48 కోట్లు + క్రెడిట్డిపాజిట్ నిష్పత్తి: 140 ప్రాధాన్యత రంగ రుణాలు:.. రూ 5398.20 కోట్లు 64.84 (ఆర్బీఐ నిబంధన: 40 ). వ్యవసాయ రుణాల పంపిణీ: రూ 4113.31 కోట్లు 49.41 (ఆర్బీఐ నిబంధన:18 ) పౌల్ట్రీ, పశుసంవర్ధక రంగానికి ప్రత్యేక దృష్టి.ముద్రా, పీఎం ఈజీ పి, ఎస్ హెచ్ జి రుణాలు: మైనారిటీలు, మహిళలు, చిన్న వ్యాపారస్తులకు ప్రోత్సాహం. పిఎం స్వానిధి రుణాలు:.. మొత్తం 12,427 మంది ప్రయోజనం పొందారు. ఎన్ పి ఏసమస్య:.. వ్యవసాయ రుణాలు, ఎస్ హెచ్ జి రుణాల్లో పెరుగుతున్న ఎన్ పి ఏలను తగ్గించేందుకు చర్యలు. ప్రధాన నిర్ణయాలు: బ్యాంకులు ప్రతి త్రైమాసిక ప్రగతిని సమీక్షి ంచి సమయానికి నివేదికలు అందజేయాలి. రైతులకు మరింత రుణ సహాయం అందించేందుకు బ్యాంకులు కృషి చేయాలి. మహిళలు, చిన్న పరిశ్రమలు, స్వయం సహాయక బృందాల కోసం మరింత రుణ మంజూరు. విద్యార్థులకు విద్యా రుణాల ప్రక్రియను వేగవంతం చేయాలి. ప్రభుత్వం, బ్యాంకులు కలిసి ఎన్పీఏ లు తగ్గించేందుకు పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి. ఈ సమావేశం ద్వారా జిల్లాలో ఆర్థిక రంగ పురోగతి, బ్యాంకుల పనితీరు మరియు ప్రాధాన్యత రంగాల రుణ సహాయంపై స్పష్టత లభించింది. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, నాబార్డ్ డిడిఎం దిలీప్ చంద్ర, ఆర్బీఐ ఎల్డీఓ పృథ్వీ, వివిధ శాఖల అధికారులు రాజ్ కుమార్, డాక్టర్ బి నరేష్, డాక్టర్ కిషోర్ బ్యాంకుల మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలి

### గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండల కేంద్రం ఐకెపి కార్యాలయంలో బుధవారం రోజున మహిళ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ రూరల్ అర్బన్ మండలాల అన్నపూర్ణ అక్షర మండల సమాఖ్యల సర్వస్వాభ్య సమావేశం నిర్వహించి నూతన పాలక వర్గ సభ్యులను గ్రామ సమాఖ్య సభ్యులు ఎన్నుకోవడం జరిగ్నిది అనంతరం రఘువరన్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ మహిళలకు పెద్ద పీట వేయడం జరుగుతుందని మహిళ సంఘాల కు ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం కింద ఆర్.టి.సి.బస్సు లు షోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు లోను బీమా పలు ఎంటర్ పెన్యూర్ యూనిట్లు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులుగా ఏకారుప దుస్తుల తయారీ కొనుగోలు కేంద్రాలు వడ్డీ లేని రుణాలు ఇంకా పలు పథకాలు అమలు చేస్తూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడం జరుగుతుందని ఇటువంటి ప్రోత్సాహకాలు అందుకొని మహిళలు మంచి మంచి విజయాలు సాధించి ఆదర్శంగా నిలవాలని అన్నారుఎపిడి చరణ్ దాస్ మాట్లాడుతు బ్యాంక్ లింకేజీ స్త్రీనిధి రుణాలతో మహిళ లు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని మంచి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో డిపియం మానిక్ రెడ్డి మండల ఎపియం వి.గంగాధర్ డియంజి దేవయ్య సి.సి.లు పి.గంగారాం రవీందర్ మరియా విధ్యాసాగర్ సిబ్బంది పద్మ,రెండు మండలాల్లోని అన్ని గ్రామ ల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్ల తదితరులు హాజరయ్యారు

# భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కమిటీ నుండి పరిశీలకులుగా వచ్చిన తిళీవీది వెంకటేశ్వర్లు మరియు జిల్లా విద్యాధికారి రాము ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కమిషనర్ ( స్కౌట్స్ ) గా బియ్యాల హరి చరణ్ రావు, జిల్లా కార్యదర్శి గా కొలగని మధు సుధన్ ,సంయుక్త కార్యదర్శి గా జమున రాణి, కమీషనర్ ( గైడ్స్) అజితా, కమీషనర్ ( కబ్స్) వినోద్ గౌడ్, కోశాధికారి గా నర్సయ్య , ఆర్గనైజింగ్ కమిషనర్ ( స్కౌట్స్ ) గా వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కమీషనర్ ( గైడ్స్ ) పద్మజ , ట్రైనింగ్ కమిషనర్ ( స్కౌట్స్ ) నాగరాజు , ట్రైనింగ్ కమిషనర్ ( గైడ్స్) సంగీత లను ఎన్నుకోవడం జరిగింది. నూత నంగా ఎన్నికైన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్గవర్గ సభ్యులకు జిల్లా విద్యాధికారి రాము మరియు ఏఎస్ఓసి వెంకటేశ్వర్లు అభినందనలు తెలియ జేశారు. అదే విధంగా ఎన్నికైన కార్యవర్గం



యొక్క పదవి కాలం 5 సంవత్సరాలు ఉంటుంది అని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో పని చేస్తున్న కబ్ మాస్టర్స్, స్కౌట్ మాస్టర్స్ మరియు గైడ్ కెప్టెన్స్ పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

# ఎమ్మెల్యేని కలిసిన నూతన ఎన్నికైన మహిళా సమైక్య అధ్యక్షురాలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం అర్బన్ అక్షర మహిళ సమాఖ్య అధ్యక్షురాలిగా నూతనంగా ఎన్నికైన గంగా భవాని రూరల్ మండల అన్నపూర్ణ మహిళ సమాఖ్య అధ్యక్షురాలిగా నూతనంగా ఎన్నికైన సత్తవ్వ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ని ఆయన నివాసం లో బుధవారం రోజున మర్యాద పూర్వకంగా కలివగా వారిని ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు వెంట ఎ పి యమ్ గంగాదర్ ఉన్నారు

# సామాజిక సేవ మనందరి కనీస బాధ్యత

### యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ రీజనల్ హెడ్ అరుణ సవిత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సామాజిక బాధ్యతలో భాగంగా జగిత్యాల లోని వివిధ మహిళా ఎస్సీ హాస్టళ్లకు 5 శుద్ధ జల తాగునీటి ఫిల్టర్స్ (వాటర్ డిస్పెన్సర్లు) అందజేసింది. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ అధికారి అరుణ సవిత హాజరై, వాటర్ డిస్పెన్సర్లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని అధిగమించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. అలాగే సమాజంలోని పౌరులు వ్యక్తిగత అభివృద్ధే కాదు సామాజిక సేవలో మన వంతు కర్తవ్యం నిర్వహించినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యం అవుతుందని తద్వారా మన జీవితానికి ఒక సార్థకత చేకూరుతుందని అన్నారు.

# బీర్పూర్ పాఠశాలలో పీఎం శ్రీ స్వచ్ఛ పక్వాడ కార్యక్రమం

ప్రభాతవార్త – బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కేంద్రంలోని ఏం.పి.పీ.ఎస్ బీర్పూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జుపాక సుదర్శన్ ఆధ్వర్యంలో బుధవారం రోజు పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛపక్వాడ కార్య క్రమాన్ని నిర్వహించినట్టు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే స్వచ్ఛ పక్వాడ ప్రతిజ్ఞను నిర్వహించి, అనంతరం స్వచ్ఛపక్వాడకు సంబంధించిన వస్తువులను పాఠశాలకు కొనుగోలు చేసి వాటి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించినట్టు తెలిపారు, తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ కవర్ల సంచులు నిషేధము, చేతుల పరిశుభ్రత ఆరోగ్య భద్రత , పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత ,మొక్కలు నాటడం సంరక్షణ, వీటి గురించి అవగాహన చేసి, అనంతరం "క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా క్లీన్ హాండ్స్ సేఫ్ హాండ్స్ను విద్యార్థులచె నినాదాలు చేపించి కార్యక్రమం ముగించినట్టు ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు యం.రమాదేవి, భోగ నాగరాణి, బి.స్వరూప,బి లలిత, మోనిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# టీంలా పని చేసినప్పుడే మంచి ఫలితాలు

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందితో సమావేశం

*పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.*

అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఒక టీంలా పని చేసినప్పుడే మంచి ఫలితాలు సాధించవచ్చని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బందితో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీసులు విధుల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిరక్ష్యం ప్రదర్శించవద్దని సూచించారు. నేరాల నియంత్రణలో, ప్రజలకు మొదటగా అందుబాటులో ఉండే బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది పాత్ర కీలకమని అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో చాలా వరకు



పారిశ్రామిక ప్రాంతమని, ఈ ప్రాంతంలో జరిగే ప్రతి విషయం గురించి ప్రతి ఒక్కరికి అవగాహన, సమాచారం ఉండాలని సూచించారు. నీట్ టర్న్ అవుట్, ఫిట్నెస్‌తో, క్రమశిక్షణతో ఎదుటివారికి ఆదర్శంగా ఉండాలని, వాహనాలను కూడా మంచిగా మైంటెనెన్సు చేయాలని సూచించారు. లా అండ్ ఆర్డర్ సమస్యల విషయంలో కమ్యూనల్ సమస్యలనేవి ఒకటి కులాల, మతాల, గ్రూప్‌ల మధ్య ఉండేవని, అలాంటివి పోలీస్ స్టేషన్లో పరిధిలో జరిగినప్పుడు అక్కడ ముఖ్య మైన వారు ఎవరు గుర్తించాలని, కారణాలు తెలుసుకోవాలని, వెంటనే సంఘటన స్థలాలను చేరుకోవాలని, పరిస్థితులను వెంటనేపై అధికారులకు తెలియజేయాలని సూచించారు.



పోలీసులు ఏదైనా సంఘటనకు సంబంధించి అలసత్వం ప్రదర్శించినట్లయితే లాండ్ ఆర్డర్ సమస్య తలెత్తే అవకాశం ఉంటుందన్నారు. క్రమశిక్షణతో విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించినట్లయితే క్షేత్రస్థాయిలో వారిని గుర్తించి రివార్డులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకూడదు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పని చేసినప్పుడే అధికారులకి మంచి పేరు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ వర్టికల్స్ ఇన్‌ఛార్జులు, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నుల పంపిణీ

*జూలపల్లి,ప్రభాతవార్త:*

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో బుధవారం రోజున ఫ్రెండ్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులను ఉయ్యాల క్రాంతి కుమార్,ఉయ్యాల నవీన్,యండి. ఇస్మాయిల్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ నవీన్,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొని హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్‌ఫోర్స్



*పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.*

79.50క్వింటాళ్ల పిడిఎస్ రైస్‌ను అక్రమంగా తరలిస్తుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ సిఐ రమేష్ బాబు సిబ్బందితో కలిసి గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 5వ ఇంక్లయిన్ వద్ద మంథని నుంచి గోదావరిఖని మీదుగా మహారాష్ట్రకి వెళ్తున్న టిఎస్ 02 యుఎ 1517 నెంబర్ గల డిసిఎం వ్యాన్ ద్వారా అక్రమంగా పిడిఎస్ రైస్‌ను తరలిస్తుండగా పట్టుకున్నారు. అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న మంథనికి చెందిన దేశెట్టి మారుతిని అదుపులోకి తీసుకున్నట్లు, మరో ఇద్దరు రాచర్ల రమేష్, ఓదెల మహేందర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. పట్టుకున్న పిడిఎస్ రైస్ విలువ సుమారు 3,08,100 రూపాయలుంటుందని తెలిపారు. స్వాధీన పరుచుకున్న పిడిఎస్ రైస్, డిసిఎం వ్యాన్, నిందితున్ని తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ సిఐ రమేష్ బాబు తెలిపారు.

## వేసవిలో మంచి నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి



*ుప్రభాతవార్త ఎలిగేడు*

వేసవి కాలంలో గ్రామాల్లో మంచినీటి ఎద్దడి రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో భాస్కరరావు అన్నారు పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు బుధవారం లాలపల్లి దూలికట్ట లోక పేట గ్రామాల్లో పారిశుద్ధ పనులు మంచినీటి సరఫరా సెగ్రిగేషన్ షెడ్ ల నిర్వహణ పనులను ఎంపీ ఓ తో కలిసి పరిశీలించారు ప్రాంగణాలలో పిచ్చి మొక్కల్ని తొలగించారు ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు వీరి వెంట హరీష్ హుస్సేన్ పంచాయతీ కార్యదర్శులు సురేష్ పున్నమయా పాల్గొన్నారు

## ఎల్ ఆర్ ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి

*ప్రభాతవార్త ఎలిగేడు*

ప్రభుత్వం భూమి రెగ్యులరైజేషన్ స్కీమును ప్రవేశపెట్టిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు మండలంలో 19 మంది ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నారని మార్చి 31 లోపు కట్టినట్లయితే 25!! వెసలు బాటు ఉంటుందన్నారు ఎల్ ఆర్ ఎస్ ద్వారా భూముల విలువ పెరగడంతో పాటు ప్రభుత్వము నుండి అనుమతులు సులభంగా పొందవచ్చున్నారు సేల్ డీడ్ ప్రకారము చట్టబద్ధంగా రెగ్యులరైజేషన్ అవుతుందన్నారు చట్టపరమైన వివాదాలు లేకుండా సహాయపడుతుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## సర్పంచుల ముందస్తు అరెస్ట్!!

*జూలపల్లి,ప్రభాతవార్త:*

సర్పంచుల బిల్స్ మంజూరు చేయాలని అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని రాష్ట్ర సర్పంచుల ఫోరం పిలుపునిస్తే తెల్లవారుజామున కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయించి పోలీస్ స్టేషన్ కు తరలించారని తెలిపారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సర్పంచుల పాత బిల్స్ అన్ని వెంటనే మంజూరు చేసి సర్పంచు!!ల ప్రాణాలను రక్షి ంచాలని ఈ ప్రాంత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు!! ఈ జిల్లా!! మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,అసెంబ్లీలో మాట్లాడి సర్పంచుల బిల్లును వెంటనే మంజూరు చేయాలని బీజేవైఎం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కంకణాల జ్యోతిబసు డిమాండ్ చేశారు.గ్రామంలో సర్పంచిగా ఎన్నికైనుండి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి దిశగా అప్పులు తీసుకొచ్చి ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తే,సర్పంచి బిల్స్ రాక అనేక మంది సర్పంచులు ఆత్మహత్య చేసుకొని చనిపోతున్నారని దీనిని వెంటనే అరికట్టి సర్పంచులను రక్షి ంచాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హెచ్చరిస్తున్నాం అని తెలిపారు.అరెస్ట్ అయినవారు ఈర్ల మల్లేశం,కంకణాల జ్యోతిబస్,ఎలిగేడు మండల సర్పంచులు ఉన్నారు.

## 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

*ఓదెల ప్రభాతవార్త.*

ఓదెల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2002



03 విద్యా సంవత్సరంలో చదువుకున్న పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఓదెలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంఖి నిర్వహించినట్లు పూర్వ విద్యార్థిని, విద్యార్థులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనానికి అప్పటి పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకర్, ఉమాదేవి, రాజ్ కుమార్, రమేష్ లతో పాటు ఉపాధ్యాయ బృందం హాజరయ్యారు.విద్యార్థులందరూ పాఠశాల నలుమూలల కలియ తిరుగుతూ నాటి స్మృతులను స్మరించుకున్నారు స్నేహితులందరూ మరోసారి ఇలా అందరం ఒక్క చోటికి చేరడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారి గురువులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, మేమొంటాలతో ఘనంగా సత్కరించారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి సందడి చేశారు.ఈ కార్యక్రమంలో 50 మంది పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కొలనూరు లో రైళ్ల హాల్టింగు కు ఎంపీ కృషి చేయాలి.

*ఓదెల ప్రభాతవార్త.*



. ఓదెల మండలంలోని కొలనూరు గేటు సమీపంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో విలేఖల సమావేశం ఏర్పాటు చేశారు కాజీపేట రామగుండం రైలు మార్గంలోని నాలుగు మండలాలకు ప్రధాన నిలయమైన కొలనూరు రైల్వే స్టేషన్ లో పలు రైళ్ళను హాల్టింకు కృషి చేయాలని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణకు పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుడు గుండేటి ఐలయ్య యాదవ్ విన్నవించుకున్నారు ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా శ్రీరాంపూర్ పెద్దపల్లి సుల్తానాబాద్ ఓదెల మండలాలకు పురాతనమైన అతిపెద్ద రైల్వే స్టేషన్ లో ప్రధాన రైళ్ల ఆగుదల లెకపోవడం బాధాకరమని నిత్యం ఎంతోమంది ప్రయాణికులకు సౌకర్యంగా ఉండే కొలనూరు రైల్వే స్టేషన్ లో అజ్నిని ప్యాసింజర్ తో పాటు కాగజ్నగర్,తిరుపతి సూపర్ఫాస్ట్ రైళ్లను నిలుపుదల చేయుటకు పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ చోరువా చూపాలని, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే విజయరమణ రావు లు తమ సహకారం అందించాలని ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ కోరారు గతంలో అజిని ప్యాసింజరు కొలనూరు రైల్వేస్టేషన్లో హాల్టింగ్ ఉండేదని ప్రస్తుతం అది లేకపోవడం ఈ ప్రాంత ప్రయాణికులకు ఎంతో అసౌకర్యంగా కలుగుతుందని ఆయన వాపోయారు. ఎన్నో గ్రామాలకు ప్రధాన నిలయంగా ఉన్న కొలనూరు రైల్వే స్టేషన్లో పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ ప్రత్యేక శ్రద్ధ వంచి రైళ్ల నిలుపుదల చేయుటకు కృషి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమం లో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, ఎస్పీ రాజయ్య, బండారి చంద్రయ్య, గుడి సుధాకర్ రెడ్డి, సాతూరి రాజేశం, మాటూరి ఎల్లయ్య, అజయ్, లక్షయ్య, ముక్కిస మల్లారెడ్డి, తోట గట్టన్నా, శంకర్, కనుకరెడ్డి, గోపాల కృష్ణ తదితర నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## కనగర్తిలో మహిళా దినోత్సవ వేడుకలు

*ఓదెల ప్రభాత వార్త.*

మండలంలోని కనగర్తి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏపీఎం లతా మంగేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ పంచాయతీ కార్యదర్శి ముత్యాల సందీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, సంపూర్ణ మహిళా సాధికారత దిశగా అడుగులు వేయాలని సూచించారు. అనంతరం కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముత్యాల సందీప్ ను ఏపీఎం మరియు వివోఏ లు మహిళా సంఘ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి ,సరోజన ,పెరిక జ్యోతి, రజియా, ప్రేమలత పాల్గొన్నారు.

# సూర్య ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



సిరిసిల్ల పట్టణంలోని సూర్య ఆక్స్ఫర్డ్ స్కూల్ ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ మాట్లాడుతూమన సంస్కృతి సాంప్రదాయాలలో మనలోని ఐక్యమతను పెంపొందించేలా పండగలు నిర్వహించుకుంటాం ఆ పండగల పూట పిండివంటలు పౌష్టిక ఆహార పదార్థాలు తయారు చేసుకుని ఆనందంగా పండగలు నిర్వహించుకుంటాం ఇలాంటి మంచి ఆహార అలవాట్లను మన పూర్వీకుల నుండి కొనసాగిస్తూనే ఉన్నాం..నేడు ఈ ఆధునిక ప్రపంచంలో ఆరోగ్యం పైన మనం తినే ఆహారం పైన శ్రద్ధ చూపలేక కొంతమంది ఈజీ జంక్ ఫుడ్ కు అలవాటు పడిపోతున్నారన్నారు.మనందరం మంచి పౌష్టికరమైన పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఆరోగ్యమైన జీవితాన్ని గడపగలం తెలిపారు. మన పూర్వీకులు చిరుధాన్యాలను పప్పు దినుసులను పాలిష్ చేయని బియ్యాన్ని ఇలాంటి ఎంతో విలువైన పోషకాలతో కూడిన ఆహార పదార్థాలను తీసుకొని శక్తివంతంగా ఉంటూ పనులు చేస్తూ ఆరోగ్యవంతమైన జీవితాలను గడిపారన్నారు.ఇప్పుడు షుగర్ మొదలగు వ్యాధుల వల్ల మళ్ళీ రాగి సంగటి జొన్న రొట్టె మక్కా రొట్టె చిరుధాన్యాలు వంటి పౌష్టిక ఆహారం ను అలవాటు చేసుకోవడం మంచిదనే భావన కలుగుతుంది అన్నారు. సూర్య ఆక్స్ఫర్డ్ స్కూల్ వాళ్ళు పిల్లలకు ఆహారం యొక్క ప్రాధాన్యతను తెలియజేసేలా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయమని ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు అభినం దనలు తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



సిరిసిల్ల పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులను పెన్నులను మంగళవారం మాజీ మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను, పెన్నులను అందించారు. పదవ తరగతి పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలను సాధించాలని జీవితంలో విద్యార్థులు ఏర్పరచుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో పదవ తరగతి ఎంతో కీలకమైనదని అన్నారు. ఈ సమయంలో చదువు పట్ల ఎవ్వరు అశ్రద్ధ చేయరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు గెంట్యాల శ్రీనివాస్ , గడ్డం లతా భాస్కర్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీష్, జిల్లా అధ్యక్షులు మానాల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

ముస్తాబాద్ , ప్రభాత వార్త:



ముస్తాబాద్ మండలం పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. కేంద్ర ఆరోగ్య కార్యక్రమాలపై మండల వైద్యాధికారిని డాక్టర్ గీతాంజలి వైద్య సిబ్బందితో సమీక్షి ంచినారు. ఆరోగ్య కార్యక్రమాలు లక్ష్యాలు సాధించాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అనిత, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను మండల కేంద్రములో బుధవారం ఘనంగా నిర్వహించారు. రామాయణాన్ని సంస్కృతం లో నుంచి తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని మండల శాలివాహన సంఘం అధ్యక్షుడు మూడపల్లి అశోక్ అన్నారు. మొల్లమాంబ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మండల శాలివాహన సంఘం ఉపాధ్యక్షుడు మూడపల్లి వంశీ, జిల్లా నాయకులు చిమ్మనగొట్టు శేఖర్, హరీష్, అనిల్, చింటు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాల పరామర్శ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలంలోని జవహారిపేట గ్రామంలో పొత్తూరి నర్సయ్య, పెద్దలింగాపూర్ లో ల్యాగల రాజయ్య, శీలం రజినీకాంత్ లు మరణించగా బిబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తిరుపతి రెడ్డి బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో రాజు, దండవేణి రజనికాంత్, గజ్జల శ్రీనివాస్, సూర శ్రీకాంత్, పయ్యావుల నవీన్, గొడిసెల రజినీకాంత్, గొల్లపెల్లి శ్రావణ్, పలుమారి రవి, కమ్మరి రవి, శీలంరాజు, ప్రశాంత్, పొత్తూరి సంతోష, వర్కోలు మల్లేశం, లింగంపల్లి ఆనంద్, జంగపల్లి నర్సయ్య, భూమేష్ పాల్గొన్నారు.

## డిజిటల్ చెల్లింపులపై విద్యార్థులకు అవగాహన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



కేంద్రములో ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో డిజిటల్ చెల్లింపుల పై బుధవారం అవగాహన ఏర్పాటు చేశారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆర్ బి ఐ యొక్క డిజిటల్ చెల్లింపులపై బ్యాంకు అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఎమ్ రమేష్ యాదవ్ మాట్లాడుతూ డిజిటల్ చెల్లింపుల ద్వారా బ్యాంకింగ్ సౌకర్యాలను ప్రజలు చాలా సులభంగా, వేగంగా నిర్వహించుకోవచ్చని తెలిపారు. డిజిటల్ చెల్లింపుల సమయం లో మోసపోకుండా ఉండడానికి సైబర్ సెక్యూరిటీ గురించి విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, ఎస్ ఎం బి లక్ష్మీ నారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రేమ లత,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

**జిల్లా వైద్యాధికారి రజిత**

ముస్తాబాద్ మార్చ్ 12 (ప్రభాత వార్త):

ముస్తాబాద్ మండలంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ . రజిత ఆధ్వర్యంలో (పీసీపీ ఎన్ డి టి )గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం అనే కార్యక్రమం పై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ముస్తాబాద్ మండల కేంద్రంలో తిరుమల నర్సింగ్ హోమ్ స్కాన్ సెంటర్ ను, పీపుల్స్ హాస్పిటల్ స్కానింగ్ సెంటర్ ను తనిఖీ చేయడం జరిగినది, తనిఖీలు గుర్తించబడిన లోపాలను రికార్డులను ఫామ్ ఎఫ్ ఆడిట్లను పరిశీలించి సరి చేసుకోవాల్సిందిగా నిర్వాహకులకు, రేడియాలజిస్టులకు వివరించడమైనది. ఈ కార్యక్రమంలో పి ఓ ఎం హెచ్ ఎన్ ఇంచార్జ్ డాక్టర్ సంపత్ కుమార్, డిప్యూటీ డెమో రాజకుమార్, బాలయ్య, షీ టీం కానిస్టేబుల్ రమాదేవి, డిఇఒ మహేష్ పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త

## మద్దిమల్ల రాయిని చెరువు 9వ ప్యాకేజీ పనులు పూర్తి చేయాలని ఎమ్మార్వోకు వినతి

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం ఉమ్మడి మద్దిమల్ల గ్రామం రాయినిచెరువు వరకు 9 వ ప్యాకేజీ పనులను ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి పంటపొలాలకు నీరు అందించాలని బుధవారం రోజు మండల ఇంచార్జి ఎమ్మార్వో మారుతి రెడ్డికి భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బండారి మహేష్,భూక్య రమేష్ నాయక్, పోతారం నరేష్, బానోత్ శ్రీనివాస్ నాయక్,మాడుగుల లింబాద్రి,కమటం రవి, బానోత్ తిరుపతి నాయక్, బోడ వెంకటేష్, ప్రవీణ్,రాజు, మామిండ్ల మోహన్, మల్లయ్య,గజన్, తిరుపతి,రైనా,బన్నీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

వీర్నపల్లి ప్రభాతవార్త:



మండల కేంద్రంలో బుధవారం రోజు స్థానిక పాల కేంద్రం సమీపంలో వీర్నపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పాడి పశువులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది వైద్య శిబిరంలో పాడి పశువులకు వచ్చే దీర్ఘకాలిక వ్యాధుల గురించి పాల ఉత్పత్తి, నాణ్యత, గేదెలకు గర్భం నిలవక పోవడం, కృత్రిమ గర్భధారణ గురించి రైతులకు వివరించారు, మందులను ఉచితంగా పంపిణీ చేశారు కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, పాల కేంద్రం అధ్యక్షులు దర్శనాల లింబద్రి, వెటర్నరీ డాక్టర్ రాహుల్, అంజిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంతోష్ నాయక్, జోగుల మంజుల కాంతయ్య, వీర్నపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పాటి దినకర్, కరీంనగర్ పాల డైరీ సూపర్ వైజర్ నేరెళ్ల నాగరాజు, గుగులోతు దేవేందర్ నాయక్,గోపాల మిత్ర, పశువైద్య సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు

## రిలే నిరాహారదీక్షలో మహిళా రైతులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలో పెద్దలింగాపూర్ గ్రామములో చేపట్టిన రిలే నిరాహారదీక్ష లో మహిళా రైతులు బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగు నీటి కోసం రిలే నిరాహారదీక్ష చేపట్టి పది రోజులు గడుస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడం బాధాకరమన్నారు. వేలకు వేలు పెట్టుబడి పెట్టి వేసిన వరి పంట నోటికచ్చే సమయములో ఎండి పోతుందని మహిళా రైతులు బాధను వ్యక్తం చేశారు. రంగ నాయక సాగర్ నుండి వచ్చే కాలువ పనులు పూర్తి చేసి నీరందిస్తే రైతులకు ఉపశమనం లభిస్తుందని అన్నారు . స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ తీసుకుని వెంటనే కాలువ పనులు పూర్తి అయ్యేలా నిధుల మంజూరికి కృషి చేయాలని ఆయా గ్రామాల మహిళా రైతులు కోరుతున్నారు .

# అధికారులు ఎల్ఆర్ఎస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**-వార్డులు గ్రామాలలో దరఖాస్తులు స్వీకరించాలి**
**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అధికారు ఎల్ఆర్ఎస్ పై ప్రత్యేక దృష్టి పెట్టి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుఎల్ ఆర్ ఎస్ పై జిల్లా విద్య అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షి ంచిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్. బుధవారం రోజున జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ తన ఛాంబర్ లో అన్ని మండలాల ఎంపిఒ, మున్సిపల్ కమిషనర్ జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి టీ పి ఓ. రాబో యే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులతో జిల్లా కోఆర్డినేటర్స్ అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షి ంచారు. అన్ని మండలాల వారీగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ పరిధిలో ఉన్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను ఒక్కో వార్డులో మూడు దరఖాస్తులను చొప్పున ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు రుసుము చెల్లింపు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రతి ఒక్క పంచాయతీ లో ప్రతి రోజు 50 దరఖాస్తులు ఎల్ ఆర్ ఎస్ రుసుము చెల్లింపులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ ఓ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పదవ తరగతి 202425 విద్యార్థులకు జిల్లా కలెక్టర్ వర్చ్యువల్ (జూమ్) సమావేశం ద్వారా విద్యార్థులతో దిశా నిర్దేశం చేశారు. 202425 విద్య సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులతో వర్చ్యువల్ (జూమ్) మీటింగ్లో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి భయాందోళన చెందకుండా పదవ తరగతి పరీక్షలను పూర్తి సన్నద్ధ తతో ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ పరీక్షలు రాయాలని, మంచి ఫలితాలను సాధించాలని వారికి సలహాలను సూచనలను ఇవ్వడం జరిగింది. విద్యార్థులందరూ కలెక్టర్ గారు సూచించిన ఖిపంచసూత్రాలనుఖి పాటించి ఉత్తమ ఫలితాలు సాధించాలని విధ్యార్థులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో ,డిపిఓ మధన్ మోహన్, జిల్లా విద్యా అధికారి, రాము, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నా ప్రాణం పోయిన.. కేసిఆర్ వెంటే ఉంటా..

**బిఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదు..**
**ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు కేసిఆర్ వెంటే ఉంటానని, బిఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి తేల్చి చెప్పారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా పలు యూట్యూబ్ ఛానల్‌లలో తాను బిఆర్ఎస్ పార్టీ నుండి మారుతున్నానంటూ, తప్పుడు అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని, ఇలాంటి దుష్పచారాలను ప్రజలు నమ్మవద్దని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. భారతదేశానికి జాతిపిత మహాత్మ గాంధీని ఏ విధంగానైతే పూజిస్తామో.. తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అనే విషయం తెలంగాణ రాష్ట్రంతో పాటు, యావత్తు భారతవనికి తెలుసునని కౌశిక్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ఒక విజన్ ఉన్న నాయకుడని, ఆయన చేసిన శాశ్వతమైన సంక్షేమ కార్యక్రమాలు చిరస్థాయిగా చరిత్రలో



నిలిచిపోతాయన్నారు. రాజకీయంగా నైతిక విలువలకు కట్టుబడిన నాయకులు, గత 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వనటువంటి హామీలను సైతం అమలు చేసి, దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు తెలంగాణ రాష్ట్రం వైపు చూసే పరిస్థితులను కల్పించిన గొప్ప రాజకీయ నేత అని కౌశిక్‌రెడ్డి కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అసత్యపు హామీలు ఇచ్చి, అబద్దాల పునాదులపై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుని, రాజకీయంగా పబ్బం గడుపుకుంటున్నారే తప్ప, గడిచిన 15నెలల కాలంలో రాష్ట్ర ప్రజలకు ఒరెగిందేమి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నతంగా అభివృద్ధి చెందా లన్న హుజురాబాద్ నియోజక వర్గాన్ని, రాష్ట్రానికి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్న తిరిగి కేసిఆర్ పాలనే కావాలని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నా కుటుంబం అని, కేఆరే నా నాయకుడని, కంఠంలో ఊపిరి ఉన్నంతవరకు ఆయన వెంటే ఉంటానని మరోమారు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తేల్చి చెప్పారు. బిఆర్ఎస్ పార్టీతో తనకు ఉన్న అనుభవాన్ని ఏ దృష్ట శక్తులు విడదీయరని కౌశిక్‌రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విసుగెత్తిన ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి రోజు రోజుకు పెరుగుతున్న ఆధారణను చూసి, హుజురాబాద్ నియోజకవర్గంలో నేటికి అన్ని వర్గాల ప్రజలు తనను గుండెల్లో పెట్టి చూసుకుంటున్నారని, తనకు వస్తున్న ఆధారణను చూసి, ఓర్వలేని కాంగ్రెస్ పార్టీలోని చేతకాని పలువురు నేతలు తనపై దుష్పచరాన్ని సృష్టిస్తున్నారని కౌశిక్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీపై, కేసిఆర్ నాయకత్వంపై తనకు సంపూర్ణ విశ్వాసం ఉందని కౌశిక్‌రెడ్డి స్పష్టం చేసారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న యూట్యూబ్ చానల్స్ పై, గుర్తించిన వ్యక్తులపై పరువునష్టం దావా వేయబోతున్నట్లు, ఆలాగే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఎమె ్మల్యే కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. బిఆర్ఎస్ కుటుంబ సభ్యులేవరు ఇలాంటి తప్పుడు ప్రచారాలను, అబద్దాలను నమ్మవద్దని, వీటిని తిప్పికొట్టాలని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ధీమా వ్యక్తం చేసారు.

# ప్రతి దివ్యాంగుడికి యూడిఐడి నెంబర్ జనరేట్ చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ జనరెట్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, స్కూల్ యూనిఫాం పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ దివ్యాంగులకు యు.డి.ఐ.డి కార్డుల జారీ కోసం సదరన్ క్యాంపు లను పరిమితమైన స్లాట్ లతో ఏర్పాటు చేసుకోవాలని, సదరం క్యాంపుల నిర్వహణ సమయంలో అవసరమైన పరికరాలు వైద్యులు అందుబాటులో ఉండాలని, దివ్యాంగులకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిసేబులిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని తెలుపుతూ, వీటి పై అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు. ఆసుపత్రిలో యూడిఐడీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు తేదీ రోజు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వసతులు కల్పించాలని అన్నారు. ప్రతి దివ్యాంగుడి యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరన్ సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తు ల పనుల కోసం మహిళా సంఘాలలో గల నైపుణ్యం కలిగిన టైలర్లను గుర్తించాలని, పిల్లలకు నాణ్యమైన స్కూల్ యూనిఫాం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, అడిషనల్ డి ఆర్ డి ఓ రవి కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# లింగంపల్లి టూ మామిడిపల్లి

**-అనుమతి పేరిట అక్రమ ఇసుక రవాణా**
**-పట్టించుకోని అధికారులు**

ప్రబాతవార్త-కొనరావుపేట:



కోనరావుపేట, మార్చి 12: అనుమతి పేరిట అక్రమదారులు ఇసుక దందాను సాగిస్తున్నారు. మండల పరిధి దాటి ఇసుక అక్రమ రవాణా చేసి కాసులు దండుకుంటున్నారు. ఇదంతా అధికారులు తెలిసిన పట్టించుకోవడం లేదు. వివరాల్లోకి వెళితే.. కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి గ్రామంలో మూలవాగులో రెవెన్యూ అధికారులు ఇసుక అనుమతి ఇచ్చారు. అలాగే వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలోని మూలవాగులో కూడా రెవెన్యూ అధికారులు ఇసుక అనుమతి ఇచ్చారు. ఈ క్రమంలో ఇదే అదునుగా బావించిన ఇసుక అక్రమదారులు తమ ఇష్టారీతిన ఇసుక ట్రాక్టర్లను నడిపించారు. అధికారులు మాత్రం గ్రామంలోని సీసీ రోడ్లకు, అనుమతి ఉన్న ఇండ్లకు ప్రభుత్వానికి డీడీలు కడితే మాత్రమే అనుమతి ఇచ్చారు. కానీ కొందరు ఇసుక అక్రమదారులు అనుమతి పేరిట ఇతర గ్రామాలకు ఇసుక రవాణా చేశారు. ఇదంతా అధికారులకు తెలిసినప్పటికీ కూడా మాకెందుకులే అని వదిలివేశారు. ప్రధానంగా కోనరావుపేట మండలానికి చివరి గ్రామమైన మామిడిపల్లికి, వేములవాడ రూరల్ మండలానికి చివరి గ్రామామైన లింగంపల్లి నుండి ఇసుక అక్రమదారులు ఇసుకను తరలించారు. అనుమతి ఉన్న చోటనే ఇసుక ట్రాక్టర్లో లోడ్ చేసుకుని హన్మజీపేట గ్రామం మీదుగా మామిడిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఇండ్లకు ఇసుకను తరలించారు సాధారణ రేటు కంటే ఎక్కువగా పైసలను దండుకుంటూ ఇసుకను తరలించారు. రెండు మండలాల వారధి తక్కువగా ఉండి ఇటు ఎవ్వరు రారు అని భావించి ట్రాక్టర్ యాజమానులు ఇసుకను తరలించారు. అధికారులు మాత్రం అనుమతి ఇచ్చాం ఎటూ తరలించినా మేకేంమని వదిలేశారు. కానీ అక్రమార్కుల ఆగడాలు ఆపడం లేదని ఆయా గ్రామాలకు చెందిన గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పందించి అక్రమ ఇసుక రవాణా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఇంటర్ పరీక్షలకు 97.8 శాతం విద్యార్థులు హాజరు

**ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

బుధవారం జిల్లాలో జరిగిన ఇంటర్ రెండవ సంవత్సరం సంవత్సరం పరీక్షకు 97.8 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని!! ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన బుధవారం!! ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్!! మొదటి సంవత్సరం మ్యాథ్స్ 2/ బాటనీ 2/ పొలిటికల్ సైన్స్ 2 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని,!! ఈ!! పరీక్షకు (5107) మంది హాజరు కావాల్సి ఉండగా, (4995)మంది హాజరు కాగా,(112) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 97.8 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని,!! పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డిసిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా పెద్దపెల్లి జిల్లా పోలీస్ శాఖలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా వచ్చిన కరుణాకర్ బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు మొక్కను అందజేశారు.

కరీంనగర్ వార్త

# ఇటుక బట్టి కార్మికుల పిల్లలకు ప్రత్యేక బోధన

**యూనిఫామ్ తో పాటు బ్యాగు, షూ అందజేస్తాం**

**కలెక్టర్ పమేలా సత్పతి**

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు ప్రత్యేక బోధన అందిస్తామని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గంగాధర మండలం గట్టుబూత్కూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటుక బట్టి కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ చదువుతున్న సుమారు 50 మంది కార్మికుల పిల్లలతో ఒడియా, హిందీలో భాషల్లో మాట్లాడారు. వారికి ఇస్తున్న ఆహారం, బోధన తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్మికుల పిల్లల కోసం యూనిఫామ్, షూ సాక్సులు, బ్యాగు అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు పలు రాష్ట్రాల్లో సంచరించే అవకాశం ఉందని, అందువల్ల వారికి ఇంగ్లీషులో బోధించాలని, సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రత్యేక బోధన ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లలకు వైద్య పరీక్షలు చేయించాలని, రక్తహీనత ఉన్న వారిని గుర్తించి సరైన చికిత్స, అనుబంధ ఆహారం అందించాలని ఆదేశించారు. డెంటల్ క్యాంపు నిర్వహించి పరీక్షలు చేయించాలని తెలిపారు. పరిశుభ్రతను, నాణ్యతను గురించి వారికి అవగాహన కల్పించాలని అన్నారు.

**ఆరవ తరగతి విద్యార్థులకు బోధించిన కలెక్టర్**

గట్టుబుత్కూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇక్కడి ఆరవ తరగతి పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టారు. ఉన్నత రంగాల్లో రాణించేందుకు ఇంగ్లీష్ ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన కిచెన్ గార్డెన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.



## ఇన్ఫోసిస్ సంస్థకి ఎంపికైన అక్షయ డిగ్రీ కళాశాల విద్యార్థిని

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

ఈ నెల 3వ తేదీన టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్ఫోసిస్ కంపెనీ జాతీయస్థాయిలో నిర్వహించిన "నేషనల్ ఎలిజిబిలిటీ ఫర్ గ్రాడ్యుయేట్స్ 2025" పరీక్షలో గ్రాడ్యుయేట్స్ కొరకు నిర్వహించిన "సిస్టమ్ అసోసియేట్" ఉద్యోగానికి అక్షయ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన సంగ సుజాత(బిఎస్సి కంప్యూటర్స్), తృతీయ సంవత్సరం విద్యార్థిని ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ వి.రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ టాస్క్ నిర్వహిస్తున్నా శిక్షణ, కళాశాలలో ప్రథమ సంవత్సరం నుండే నిర్వహిస్తున్న ప్రత్యేక నైపుణ్య కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ప్రతిభావంతులుగా రాణిస్తూన్నారని చెప్పారు. వివిధ దేశీయ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, టి.పి.ఓ.,టాస్క్ జిల్లా సమన్వయకర్త ఎ.గంగాప్రసాద్ , అధ్యాపకబృందం పాల్గొన్నారు




## ఎల్ఆర్ఎస్అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు సువర్ణ అవకాశం**

**ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలి**

**అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి**

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు, ప్లాట్ల రెగ్యులరైజేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్ ఆర్ ఎస్ 25 శాతం రాయితీ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, సబ్ రిజిస్ట్రార్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, కార్యదర్శులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్. ఆర్. ఎస్ పై బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఎఫ్.టి.ఎల్, నిషేధించిన సర్వే నెంబర్లు మినహా ఎల్. ఆర్. ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించామని తెలిపారు. రుసుము ఎంత అనేది ఎవరైనా తమ సెల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పరిశీలించవచ్చని అన్నారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఎవరైనా ఈనెల 31వ తేదీ లోగా చెల్లిస్తే 25 శాతం మినహాయింపు ఉంటుందని తెలిపారు. రుసుము చెల్లించిన వారి దరఖాస్తు అధికారులు పరిశీలించి రెండు రోజుల్లోనే అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు. అనధికారికంగా లేఅవుట్లు చేసి అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందని అన్నారు. ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో కూడా ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25!! రాయితీ పొందాలని తెలిపారు. జిల్లాలో 68,405 ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు రాగా 44,437 ఆమోదం పొందాయని తెలిపారు. కార్యదర్శులు, వార్డు స్థాయి అధికారులు ఎల్ ఆర్ ఎస్ రాయితీపట్ల ప్రజలకు విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ప్రతి గ్రామపంచాయతీలలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. క్రమబద్ధీకరణకు రుసుము నిర్ణయించిన వారందరికీ సమాచారం



చేరేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సుడా డిటిసిపిఓ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్లు,సబ్ రిజిస్ట్రార్లు పాల్గొన్నారు.



## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సిపి నగరంలోని ట్రాఫిక్ రద్దీపై పరిశీలన

*కరీంనగర్ క్రైమ్,ప్రభాత వార్త:*

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని టౌన్ డివిజన్ లోని పలు ప్రాంతాలను, ప్రధాన కూడళ్ళను బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సందర్శించారు. టౌన్ డివిజన్లోని కరీంనగర్ వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్ పోలీసు స్టేషన్లలోని పలు సమస్యాత్మక ప్రాంతాలలో పోలీస్ కమిషనర్ పర్యటించారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను, ఆయా ప్రాంతాలలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ట్రాఫిక్ పోలీసులు తీసుకున్న చర్యలను పర్యవేక్షి ంచారు. కమిషనరేట్ లో ప్రధాన రహదారులను సందర్శించారు. పోలీసు స్టేషన్ ల పరిధులను చూసారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ వెంట టౌన్ డివిజన్ ఏసిపి వెంకటస్వామి, ట్రాఫిక్ ఏసిపి స్వామి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రమేష్ ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. ఇంటర్మీడియట్ బోర్డ్ పరీక్షలు జరుగుతున్నందున పలు పరీక్ష కేంద్రాలను సందర్శించారు. పరీక్షలు జరిగే తీరును ఆయన పరిశీలించారు. అనంతరం కరీంనగర్ బస్టాండ్ ను సందర్శించారు. ఆర్టీసీ అధికారులతో సమావేశమయ్యారు. బస్టాండ్ ఆవరణలో గల సీసీ కెమెరాలు ఏర్పాటు వాటి పనితీరును గురించి తెలుసుకున్నారు.



## దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాల పంపిణీ

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

అలీంకో సంస్థ సహకారంతో, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలోని భవిత కేంద్రాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయ ఉపకారణాలను పంపిణీ చేశారు. కరీంనగర్ ముకురంపురాలోని భవిత కేంద్రంలో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దివ్యాంగ విద్యార్థులకు సహాయపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని భవిత కేంద్రాలలో దివ్యాంగుల ఆలనా పాలన చూస్తున్న సిబ్బంది సేవలు గొప్పవని కొనియాడారు. 108 మంది పిల్లలకు సహాయ ఉపకరణాలు అవసరంగా గుర్తించి, కాలిపర్, వీల్ చైర్, ట్రై సైకిల్ వంటి ఉపకరణాలు అందజేశామని తెలిపారు. భవిత కేంద్రాల్లో దివ్యాంగుల కోసం అన్ని సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. భవిత సిబ్బందికి కేంద్రంలోఎలాంటి అవసరం ఉన్నా తమను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, అలీమ్ కో సంస్థ ప్రతినిధులు, భవిత కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.



## నడికూడ లో రోడ్డు ప్రమాదం...

**-- గూడూరు గ్రామానికి చెందిన 15 మందికి గాయాలు**

కమలాపూర్, ప్రభాత వార్త:

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన మహిళలు నడికుడ మండలం మల్కప్పేట గ్రామానికి కూలీ పని మీద టాటా



ఏస్ ట్రాలీలో 30 మంది మహిళలు వెళ్లారు. పని ముగించుకుని ట్రాలీ లో తిరిగి ఇంటికి వస్తుండగా నడికూడ పెట్రోల్ పంపు వద్ద చెర్లపల్లి గ్రామానికి చెందిన రావుల కొమురు మల్లు (60) అను వ్యక్తి బండి మీద ట్రాలీ కి అడ్డు రావడంతో కొమురు మల్లు అను అతనిని తప్పించబోయి డ్రైవర్ డివైడర్ ను ఢీకొట్టగా ఆటో బోల్తా పడింది. అక్కడి స్థానికులు వెంటనే 108 సహాయంతో వారిని కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందులో ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని వెంటనే అంబులెన్స్ ద్వారా వరంగల్ ఎంజీఎం కు తరలించారు. 10 మందికి స్వల్ప గాయాలు కాగా వారికి ప్రథమ చికిత్స అందించినట్లు డాక్టర్ వరుణ్ కుమార్ తెలిపారు. రోడ్డు ప్రమాదం విషయం తెలుసుకున్న నడికూడ తహశీల్దార్ నాగరాజు, కమలాపూర్ తహశీల్దార్ సురేష్, ఆర్ఐ లు శ్రీనివాస్ లు కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. గాయపడిన వారిని తనిఖీ చేసి మరింత సమాచారం అడిగి తెలుసుకున్నారు.

## కమలాపూర్ లో మహిళల సాధికారత కోసం కన్వర్జెన్స్ కార్యక్రమం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల డిప్యూటీ తహశీల్దార్ శోభారాణి అధ్యక్షతన సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో బుధవారం కమలాపూర్ మండల కేంద్రంలో కన్వర్జెన్సీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ శోభారాణి మాట్లాడుతూ లింగ ఆధారిత



హింసపై చర్యలో భాగంగా మహిళలు, పురుషులు సమానమని, మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని, మహిళలు అన్ని రంగాల్లో రాణించగలరని, ప్రతి స్త్రీ తమ సొంత కుటుంబాలు, సమాజాలలో ఇలాంటి పాత్ర పోషిస్తుందని ఆమె వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మౌటం పద్మ కుమారి సర్వోదయ కమిటీలో మెంబర్ గా ఉండి పది మందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.హెల్త్ డిపార్ట్‌మెంట్ నర్సింగ్ ఆఫీసర్ ప్రమీలా ఒకరి లక్ష్యాలను సాధించడంలో ఆరోగ్యం, ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించి చెప్పారు. ఎంఎస్ కార్యదర్శి స్రవంతి, సహాయ కార్యదర్శి సంధ్యారాణి, ఆడ, మగ అని వివక్షం లేకుండా అందరూ సమానులే అని, ఒకరికొకరు సహకారం అందించుకోవాలని వారన్నారు. స్త్రీ లేనిదే సృష్టి లేదని ఐకెపిసిసి మౌనిక అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వోదయ క్లస్టర్ కో ఆర్డినేటర్ భోగి శ్రీలత, మెంబర్స్ సరిత, కళ్యాణి, సవిత, భాగ్య లక్ష్మి, ఉదయ శ్రీ, పుష్పలీల, వివోఏలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో బాబు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు బుధవారం అంబాల గ్రామ పంచాయతీలో నడుస్తున్నటువంటి ఉపాధి హామీ పనులను



పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు ప్రతి గ్రామంలో కనీసం 80 మంది కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని, వేసవి కాలము దృష్ట్యా ప్రతి పని ప్రదేశంలో మంచినీటి సౌకర్యము, నీడ సౌకర్యం కల్పించాలని ఎంపీడీవో బాబు సూచించారు. ఏఎన్ఎం, ఆశా వర్కర్ల వద్ద నుండి ఓఆర్ఎస్ ప్యాకెట్లు తీసుకొని, ఫస్ట్ ఎయిడ్ కిట్ కూడా ఏర్పాటు చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. ఉపాధి హామీ సిబ్బంది తప్పనిసరిగా పని ప్రదేశంలో 300 రూపాయలు కూలి పడే విధంగా మార్కౌట్ ఇచ్చి, ఉపాధి హామీ కూలీలతో కనీసం 6 గంటల నుండి ఏడు గంటల వరకు పని చేయించి, కొలతల ప్రకారం చెల్లింపులు చేయాలని ఆదేశించారు. ఈ సందర్శనలో గ్రామపంచాయతి కార్యదర్శి శ్రీనివాస్ తో పాటు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో కౌలు రైతు మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ గ్రామానికి చెందిన కొమురయ్య అనే రైతు కరెంటు షాక్ తో మరణించారు. వ్యవసాయ బావి వద్ద జరిగిన ఈ ప్రమాదంలో కొమురయ్య కరెంటు స్టార్టర్ దగ్గర చనిపోయి కింద పడిపోయాడు. తన భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం ఉదయం ముప్పు కుమారస్వామి అనే కౌలు రైతు కౌలుకు తీసుకున్న వల్లె కొమురయ్య వ్యవసాయ బావి వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోయేసరికి భార్య రమ కౌలుకు తీసుకున్న వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూడగా తన భర్త బావి వద్ద ప్రస్తుత కరెంట్ స్టార్టర్ దగ్గర చనిపోయినట్లు గుర్తించింది. ఈ విషయంలో కమలాపూర్ పోలీస్ స్టేషన్ నందు తన భర్త కరెంట్ షాక్ తోనే చనిపోయాడని ఫిర్యాదు చేసింది. రమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ముందస్తు అరెస్టు....

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బుధవారం తమ పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచులైన పోతుల నర్సయ్య, మల్లి స్వామి, మోరె సారయ్యలతో పాటు విఆర్ఏ, గ్రామ రెవెన్యూ సహాయకులు తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలని ఛలో హైదరాబాద్ కు వెళ్ళేందుకు బస్టాండ్ వద్ద గుమ్మికూడినందున ముందస్తుగా అరెస్టు చేసి సుమోటో కేసుగా నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## పదవతరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

ఇల్లంతకుంట, ప్రభాతవా

మండలములోని రేపాక జిల్లా పరిషత్ పాఠశాల పదవతరగతి విద్యార్థులకు బుధవారం పరీక్ష ప్యాడ్లు అందించారు. గ్రామానికి చెందిన రొండ్ల ఊర్మిళ తిరుపతి రెడ్డి లు అందించారు.అదే విధంగా పదవతరగతి లో 10/10 సాధించిన వారికి నగదు పారితోషికం అందించడం జరుగుతుందని తెలిపారు. రొండ్ల ఊర్మిళ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రేవతి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మీసాల లీల,వీరారెడ్డి, రామేశ్వర్ రెడ్డి, ఎండి అక్బార్ హైమద్, మల్లికార్జున్ ,మాధవి, సుజాత, పూజ,మల్లయ్య తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈజీఎస్ పనులు ప్రారంభించిన ఎంపీడీవో బాబు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామపంచాయతీలో ఈజీఎస్ పౌల్ట్రీషెడ్ పనులను ఎంపీడీవో బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదన్నపేట గ్రామంలో ఈ పౌల్ట్రీ షెడ్ వ్యవసాయానికి ఒక వేదికను అందిస్తుందన్నారు. ఉపాధి అవకాశాలను సృష్టించడం ,ఈ ప్రాంతంలో ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈజీఎస్, పౌల్ట్రీ షెడ్ పౌల్ట్రీ వ్యవసాయానికి అనువైన వాతావరణాన్ని అందించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమేష్, గ్రామస్తులు చరణ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.






## మడిపల్లిలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జమ్మికుంట మండలంలోని మడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నా విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం ప్యాడ్లు, పెన్నులు, స్కెల్, విద్యార్థులకు ఉపయోగపడే పలు వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ హేమలత హాజరై మాట్లాడుతూ... చదువుతోనే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని, విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని, 10 వ తరగతితోనే భవిష్యత్ కు తొలిమెట్టని అన్నారు. అదే విధంగా పదవ తరగతిలో 100 ఉత్తీర్ణత సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో కరీంనగర్ జిల్లాలోనే జమ్మికుంట మండలం అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. అదే విధంగా 10/10 జిపిఏ సాధించిన విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించే విధంగా బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెన్నవేన రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గెటి కుమారస్వామి, ఉప్పుల సాంబశివ రెడ్డి, మ్యాకమల్ల అశోక్, మంగ అశోక్, పల్లకొండ సదానందం, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్, మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్ పంజాల అజయ్, అమృత, శివ, పర్లపల్లి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కాయిత

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

టియుడబ్ల్యూజే (ఐజేయు) హుజురాబాద్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం హుజురాబాద్ లోని మధువని గార్డెన్‌లో ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులకు ఎన్నికలు కాగా ఎన్నికల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కాయిత రాములు గెలుపొందగా, ప్రధాన కార్యదర్శిగా కామని రవీందర్ గెలుపొందారు. అలాగే ఉపాధ్యక్షులుగా ముష్క శ్రీనివాస్, పిల్లల సతీష్ కుమార్, మాడ రవీందర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శిలుగా కుడిక్యాల సాయి, మచ్చిక చందు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గోస్కుల రాజ్ కుమార్, కోశాధికారిగా కేశబోయిన స్వామి, కార్యవర్గ సభ్యులుగా హర్షిల్ అజీమ్, నాగవల్లి రాజు, మంతెన కిరణ్ కుమార్, భరత రజినీకాంత్, అబ్దుల్ ఫహీం, బత్తుల రాజలింగం, పోతురాజు సంపత్, చిర సుదర్శన్, తాటిపాముల దేవేందర్, మర్రి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాయిత రాములు, కామని రవీందర్ లు మాట్లాడుతూ... తమకు ఓటు వేసి గెలిపించిన తోటి పాత్రికేయ మిత్రులకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జర్నలిస్టుల సమస్యలతో పాటు ప్రధాన సమస్య అయిన జర్నలిస్టుల నివేషణ స్థలాలపై ఎలాంటి పోరాటాలకైనా సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, కొయ్యడ చంద్రశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్, స్టేట్ హెల్త్ కమిటీ మెంబర్ మహేంద్రాచారి తో పాటు జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్

సుల్తానాబాద్ ప్రభాతవార్త

మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సుల్తానాబాద్ పట్టణంలో విస్తృతంగా పర్యటించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా పరిషత్ హై స్కూల్, ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణంలో 1036 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం ఆమోదించడం జరిగిందని, వీరిని ఫాలో అప్ చేస్తూ మార్చి 31 లోగా ఫీజు చెల్లించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. మార్చి 31 లోపు పూర్తి స్థాయిలో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించినట్లయితే 25!! రిబేట్ లభిస్తుందని,



పట్టణంలోని వార్డు అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి ప్రతి ఒక్క దరఖాస్తుదారుడికి ఫోన్ చేసి తప్పనిసరిగా మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో జరుగుతున్న అదనపు తరగతుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు నిర్వహించాలని, ఎమర్జెన్సీ కేసులు ఉంటే కరీంనగర్ లేదా పెద్దపల్లి ఆసుపత్రులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జనరల్ ఓపి సంఖ్య పెరిగేలా చూడాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుధ్య నిర్వహణ ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను పరిశీలించి నిర్వాహకులతో క్యాంటీన్ నిర్వహిస్తున్న తీరు మరియు క్యాంటీన్ సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్, మండల విద్యాశాఖ అధికారి రాజయ్య, హెడ్మాస్టర్ శారద, ఆర్.ఎం.ఓ డాక్టర్ మహేందర్, వైద్యాధికారులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం 25న ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం గోదావరిఖని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 10 నుంచి 25వ తేదీ వరకు పోరుబాట కార్యక్రమం పలు డివిజన్లలో నిర్వహించి ప్రజా సమస్యలు అధ్యయనం చేయాలని, సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25న మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా సిపిఎం పోరుబాట బృంద నాయకులు వేల్పుల కుమారస్వామి ఆధ్వర్యంలో 35వ డివిజన్లో రెండవ రోజు బుధవారం పోరుబాట



కార్యక్రమాన్ని కొనసాగించారు. డివిజన్లోని సిక్ హాస్పిటల్ వెనుక బస్తీలో ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో ప్రధానంగా డివిజన్లో అనేక గల్లీల్లో రోడ్ల మధ్యలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు తీసి కుండీలు కట్టి రోడ్లు వేయలేదని, దీంతో నడవడానికి, మోటార్ సైకిల్, ఆటోలు వెళ్ళలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అంతే కాకుండా వర్షం వస్తే పైనుండి వచ్చే వర్షం నీరు, డ్రైనేజీ నీరు నేరుగా ఇండ్లల్లో వచ్చి చేరుతుందని, ఆ నీళ్లను ఎత్తి పోయలేక పోతున్నామని, రోగాల బారిన పడుతున్నామని, ఓట్లు వేయించుకుని గెలిచిన కార్పొరేటర్లు గానీ, అధికారులు గానీ పట్టించుకోవడం లేదని అక్కడి ప్రజలు సిపిఎం బృందానికి తెలిపారు. డివిజన్లో రోడ్ల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరాడుతుందని, అందులో భాగంగానే డివిజన్లో సమస్యలపై అధ్యయనం చేస్తున్నామని అన్నారు. 25న సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని, ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని డివిజన్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పోరుబాట బృంద సభ్యులు నేర్వట్ల నర్సయ్య, ఫైముద, పీర్ మహ్మద్, రంగన్న, ఎం.రాజయ్య, ఎం.దీప, బి.మహేశ్వరి, బి.సతీష్, పి.రమేష్ తదితరులున్నారు.

# ఉద్యోగుల, పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యాలకు సింగరేణి కృషి

## సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

బొగ్గు ఉత్పత్తే కాకుండా ఉద్యోగుల, పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యాలకు సింగరేణి కృషి చేస్తుందని ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా వకీలుపల్లి గనికి సంబంధించి రేమేడియేషన్ ప్లాన్ క్రింద కొనుగోలు చేసిన డిస్పెన్సరీలో ట్రేడ్ మిల్, క్రయో థెరిపి, ఫైజ్ వైబ్రేట్, అల్ట్రా సౌండ్ మసాజర్ పరికరాలను కాలనీ సెక్టార్ 3 ఏర్పాటు చేసి బుధవారం ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం బి.వెంకటయ్య, విశిష్ట అతిథిగా రామగుండం ఎసిఎంఓ డాక్టర్ కిరణ్



రాజ్ హాజరై వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఈ పరికరాల ద్వారా ఉద్యోగులకు పక్షవాతం, ఆపరేషన్స్ వల్ల బిగుసుకుపోయిన కండరాలను మసాజ్ ద్వారా మామూలు స్థితిలోనికి తీసుకురావచ్చని అన్నారు. అలాగే ఈ పరికరాలను పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా మెడికల్ క్యాంప్‌లలో ఉపయోగించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, వకీలుపల్లి గని ఏజెంట్ ఎ.నెహ్రూ, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, పర్యావరణ అధికారులు సురేష్ బాబు, వేణు, వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ఆదినారాయణ, డాక్టర్ సాహితి, ప్యారా మెడికల్ సిబ్బంది, నాయకులు ఎల్.ప్రకాష్, అన్నారావ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సత్తా చాటుతున్న మహిళలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఎన్నో విజయాలను సాధిస్తున్నారని, సింగరేణిలో కూడా మహిళలు అన్ని విభాగాలలో పని చేస్తూ తమ సత్తాను చాటుతున్నారని ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిఎం బి.వెంకటయ్య, ఏరియా సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య హాజరయ్యారు. సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగులు పెరుగుతున్నారని అన్నారు. సింగరేణి సంస్థ స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణలు అందిస్తుందన్నారు. సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య మాట్లాడుతూ మగవాళ్ళతో మహిళలు పోటీ పడుతున్నా... కొన్ని రంగాలలో కాస్త వివక్షకు గురవుతున్నప్పటికీ దూసుకుపోతూ తమ సత్తాను నిరూపించుకుంటున్నారు. మహిళల యొక్క గొప్పతనాన్ని తెలియజేసేలా, మహిళా సాధికారతకు పట్టం కట్టేలా ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలోజిగురు రవీందర్, సోనాలీ కైబెద్య, . ఎస్.అనిల్ కుమార్, ఎస్.కవిత, కల్పన, జె.సునీత, ఎర్రన్న,మురళీకృష్ణ, వెంకట రామ చంద్ర, షరీఫ్ మహమ్మద్, శ్యామ్ ప్రసాద్, నరేందర్ రెడ్డి, బి.దేవరెడ్డి తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## రామగుండంలో విమానాశ్రయం స్థాపనపై కేంద్ర మంత్రితో చర్చ

గోదావరిఖని, ప్రభాతవార్త.



పరిశ్రమల హబ్‌గా ఎదుగుతున్న రామగుండంలో విమానాశ్రయం ద్వారా వ్యాపార, పరిశ్రమల వృద్ధికి ప్రోత్సాహం లభిస్తుందని కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజారపు రాంమోహన్ నాయుడుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరించారు. కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడును న్యూఢిల్లీలో వారు కలిసి రామగుండం విమానాశ్రయం ప్రతిపాదనను ప్రస్తావించారు. స్థానిక ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి, పెట్టుబడులు ఆకర్షించడానికి విమానాశ్రయం కీలకం, రామగుండంలో తాజా అధ్యయనం చేపట్టాలని కోరారు. తద్వారా సాధ్యాసాధ్యాలపై స్పష్టత వస్తుందని వివరించారు. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని, విమానాశ్రయం స్థాపనకు సాధ్యాసాధ్యాలపై త్వరలో అధ్యయనం ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. దీంతో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ బృందాన్ని పంపించి సమగ్ర పరిశీలన చేయనున్నట్లు వారు వెల్లడిరచారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ రామగుండంలో విమానాశ్రయం సాధ్యమయ్యేలా అన్ని కార్యాచరణలు చేపడతామని హామీ ఇచ్చారు. రాష్ట్ర స్థాయిలో అవసరమైన మద్దతును ప్రభుత్వం నుంచి అందించేందుకు మంత్రి వెంకటరెడ్డి కూడా దృఢ సంకల్పంతో ఉన్నారని తెలిపారు.

## ఎల్ ఆర్ ఎస్ పై అవగాహన

సుల్తానాబాద్ ప్రభాతవార్త



ఎల్ ఆర్ ఎస్ పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం పట్టణంలో ని మినీ కలెక్టరేట్ కార్యాలయ నవుదాయంవులోని రిజిస్ట్రేషన్ కార్యాలయములో పట్టణానికి చెందిన దస్తావేజు లేఖరులకు రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ జిల్లా అధికారి ప్రవీణ్ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించి ఎల్ అర్ ఎస్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ ఓం ప్రకాశ్ , దస్తావేజు లేఖరులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం మెడికల్ కళాశాలలో, గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని, ఏమీ మారలేదని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి కొంటు సాగర్, సహాయ కార్యదర్శి అట్లా శివ కుమార్, ఉపాధ్యక్షులు గొర్రెంకల సురేష్, జిల్లా కమిటీ సభ్యులు సూర్య మండిపడ్డారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం సందర్శించారు. పేషెంట్లకు పౌష్టిక ఆహారమైన కోడిగుడ్డును అందించడంలో ఆసుపత్రి సిబ్బంది, క్రెడెట్ సిబ్బంది మధ్య సమన్వయ లోపంతో పూర్తి స్థాయిలో పేషంట్లకి అందడం లేదని, పేషెంట్లు నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. రోజు వేల మంది ప్రజలు గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వస్తూ ఉంటారని, వారిని దృష్టిలో పెట్టుకొని ఓపి కౌంటర్ల దగ్గర కనీసం త్రాగడానికి మంచినీరు కూడా లేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. శానిటేషన్, పేషెంట్ కేర్ డిపార్ట్మెంట్లకు సంబంధించిన సూపర్ వైజర్, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా మొదటి అంతస్తులో త్రాగునీరు వృధా అవుతూ అపరిశుభ్రత దర్శనమిస్తోందన్నారు. మొదటి అంతస్తులో బిల్డింగ్ రెనోవేషన్ పనులు జరుగుతున్న నిమిత్తం చిన్నపిల్లలకు సంబంధించిన బెడ్లన్నింటిని జాగ్రత్తగా పాడవకుండా స్టోర్ రూమ్‌లో భద్రపరచాల్సింది పోయి నిర్లక్ష్యంగా పడేయడం ప్రజాధనం పట్ల ఎంత శ్రద్ధగా వహిస్తున్నారనేది అర్థమవుతుందని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా కలెక్టర్, అధికారులు స్పందించి రోగులకు ఎలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# పోలీసుస్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ



గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు తదితర విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. కమిషనర్ బాధ్యతలను సేకరించిన తర్వాత మొదటిసారిగా తనిఖీకి రావడంతో ఎస్సై గొల్లపల్లి అనూష ఘనంగా స్వాగతం పలికారుఈ కార్యక్రమంలో చొప్పదండి ఇంచార్జి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఉన్న కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ , పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్. ఓ. ఎస్సై అనూష అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



## కరాటే లో విద్యార్థుల ప్రతిభ



గంగాధర.. ప్రభాత వార్త

గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో శ్రీ సరస్వతి హై స్కూల్ 70 మంది విద్యార్థులు కరాటేలో ప్రతిభ కనబరిచి సర్టిఫికెట్లు మరియు బెల్టులు సాధించారు ఓకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ బుధవారం రోజున స్థానిక ఫంక్షన్ హాల్ లో కరాటే లో వివిధ పరీక్షలను చీఫ్ ఎగ్జామినర్.కే, వసంత్ కుమార్. నిర్వహించారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి బెల్టులు ప్రశంసా పత్రాలు అందించి విద్యార్థులను అభినందిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే చదువుతోపాటు శారీరక దృఢత్వం తప్పక ఉండాలని దానికి కరాటే చాలా అవసరమని అమ్మాయిలు ఆత్మరక్షణకై తప్పకుండా కరాటే లాంటి యుద్ధ విద్యలు నేర్చుకోవాలని ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి రాజశేఖర్. ప్రిన్సిపాల్ మిట్టపల్లి మాధవి. కరాటే శిక్షకుడు పి శ్రీనివాస్.ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న సామాజికవేత్త తుడి లచ్చన్న

### ..వైద్యం కోసం పది వేలు ఆర్థిక సహాయం



గంగాధర.. ప్రభాత వార్త

కొడిమ్యాల పట్టణానికి చెందిన చొక్కాల సాయికుమార్ ముదిరాజ్ బైక్ ప్రమాదంలో గాయపడి కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు కొడిమ్యాలకు చెందిన బల్ల పోచమల్లు భోగ రాకేష్ టిఎల్ యువసేన సభ్యులు తుడి లచ్చన్న గారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి టి యల్ యువసేన తరఫున పదివేల ఆర్థిక సాయం చేసి మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి సిబ్బందితో ఫోన్లో మాట్లాడారు.ఈ కార్యక్రమ్నాలో కూనవేని రాజశేఖర్ బైరి శ్రీధర్ బల్ల పోచమల్లు కొడిమ్యాల ముదిరాజ్ సంఘం నాయకులు బల్ల లక్ష్మీ ్మనారాయణ గుడిపల్లి లక్ష్మీ ్మ నర్సయ్య మారుపాక నాగరాజు పాల్గొన్నారు

## ప్రతి దివ్యాంగుడికి యూడిఐడి నెంబర్ జనరేట్ చేయాలి

ెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ జనరెట్ చేయాలని!! జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, స్కూల్ యూనిఫాం పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,!! దివ్యాంగులకు యు.డి.ఐ.డి కార్డుల జారీ కోసం సదరన్ క్యాంపు లను పరిమితమైన స్లాట్ లతో ఏర్పాటు చేసుకోవాలని, సదరం క్యాంపుల నిర్వహణ సమయంలో అవసరమైన పరికరాలు వైద్యులు అందుబాటులో ఉండాలని, దివ్యాంగులకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిసేబులిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని తెలుపుతూ, వీటి పై అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని!! కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు. ఆసుపత్రిలో యూడిఐడీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు తేదీ రోజు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వసతులు కల్పించాలని అన్నారు. ప్రతి దివ్యాంగుడి యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరన్ సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని!! అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తు!!ల పనుల కోసం మహిళా సంఘాలలో గల ్నైపుణ్యం కలిగిన ్టైలర్లను గుర్తించాలని, పిల్లలకు నాణ్యమైన స్కూల్ యూనిఫాం అందించాలని అన్నారు. ఏక రూప దుస్తుల కట్టింగ్ కోసం బల్క్ కటింగ్ మిషన్,!! బటన్ కాజా మెషిన్ ఏర్పాటు చేసుకోవాలని, మండలంలో రెండు మూడు ప్రదేశాలలో స్టిచ్చింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఏక రూప దుస్తుల కుట్టు పనులు వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, అడిషనల్ డి ఆర్ డి ఓ రవి కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల బారి నుండి కాపాడండి మహా ప్రభు.

### ......పట్టించుకోని అధికారులు రోడ్డుపై నడవాలంటేనే భయం

### ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త,

వీధి కుక్కల న ం ం డ ి





రక్షి ంచండి మహాప్రభువు అని మండల పరిధిలోని రాజంపేట గ్రామస్తులు మొరపెట్టుకుం టున్న అధికారులు పట్టించుకోవ డంలేదని ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. చొప్పదండి పట్టణంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో నిత్యం వీధి కుక్కలు మనుషులను పిక్కలు పీకేల కరుస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో బుధవారం ఉదయం దీకొండ లక్షి ్మ లింగమ్మ సిర్ర రిషిక దయ్యాల లక్ష ్మయ్య లను కుక్కలు కలవడంతో బాధితులు చొప్పదండిపట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్సను తీసుకొని కరీంనగర్ జిల్లా ప్రధాన ఆస్పత్రికి వెళ్లారు వీధి కుక్కలకు జడిసి చిన్నపిల్లలు బడికి వెళ్లాలన్న జంకుతున్నారని తెలిపారు ఇంటి వద్ద సేద తీరుతున్న పెద్దలను పిల్లలను కుక్కల గుంపులు వచ్చి కరుస్తున్నాయని తక్షణమే అధికారులు స్పందించి కుక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు ప్రభుత్వ నిబంధనల పేరుతో కాలయాపన చేస్తే ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని అన్నారు

## కోతుల, పక్షుల బెడద నుండి పంటను కాపాడుకోవడానికి రైతు వినూతన ప్రయోగం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండికి పట్టణానికిచెందిన ఒక రైతు తను వేసిన పంటను కాపాడుకోవడానికి వినూతలమైన ప్రయోగాన్ని చేశారు తాను పండించిన మొక్కజొన్న పంటపై రోజు కోతులు పక్షులు దాడి చేయడంతో పంటకు నష్టం వాటిల్లుతుంది ఈ నేపథ్యంలో రైతు రాజన్నల తిరుపతి వినూత్న ఆలోచనతో తన పంటను కాపాడుకుంటున్నారు. తాను మూడు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేయగా.. కోతుల గుంపు, పక్షులు వచ్చి పాడు చేసేవి. చేతి కందే దశలో పంట దెబ్బతింటుందనే ఉద్దేశంతో బ్యాటరీతో కూడిన మైక్ చేనులోని ఒక చెట్టుకు కట్టాడు. మైక్ లో కుక్కల అరుపులు రికార్డు చేసి ఉదయం నాలుగు గంటలు, సాయంత్రం నాలుగుగంటలు వినిపించేలా చేయడంతో కోతులు, పక్షుల బెడద తగ్గిందని రైతు తెలిపారు.

## ఇంటర్ పరీక్షలకు 97.8 శాతం విద్యార్థులు హాజరు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

బుధవారం జిల్లాలో జరిగిన ఇంటర్ రెండవ సంవత్సరం సంవత్సరం పరీక్షకు 97.8 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని!! ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన బుధవారం!! ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్!! మొదటి సంవత్సరం మ్యాథ్స్ 2/ బాటనీ 2/ పొలిటికల్ సైన్స్ 2 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని,!! ఈ!! పరీక్షకు (5107) మంది హాజరు కావాల్సి ఉండగా, (4995)మంది హాజరు కాగా,(112) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 97.8 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని,!! పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డిసిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా పెద్దపెల్లి జిల్లా పోలీస్ శాఖలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా వచ్చిన కరుణాకర్ బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు మొక్కను అందజేశారు.

## ఓదెల లో సమీక్ష సమావేశం నిర్వహించిన డిపిఓ

ఓదెల ప్రభాతవార్త

ఓ్దెల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో నెలకొన్న సమస్యలు మరియు పరిపాలన నిర్వహణ తీరుపై బుధవారం జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య పంచాయతీ కార్యదర్శులు మరియు కంప్యూటర్ ఆపరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఇందులో భాగంగా శానిటేషన్ స్పెషల్ డ్రైవ్, డిఎస్ఆర్ ఎంట్రీ, ఇంటి పన్ను, ఎల్లారెస్ ఫీజు, ఉపాధి హామీ పనుల నిర్వహణ అలాగే ఇతర అంశములపై పూర్తి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ షబ్బీర్ పాష, వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు

# కమనీయం..రమనీయం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం**

చందుర్తి మార్చి 12 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రహల్లాద పర్వతంపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం బుధవారం అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా జరిగింది, అధ్యయన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతి సంవత్సరం స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుంది, ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు శ్రీవారి మేలుకొలుపు , 6 గంటల నుంచి 10 గంటల వరకు అభిషేకాలు, అగ్ని ప్రతిష్ట, ధ్వజ కుంభారాధన, పూర్ణాహుతిలను వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య సాగాయి, ఉదయం 11:45 నిమిషాల ముహూర్తమునకు కళ్యాణాన్ని ప్రారంభించారు. సుమారు రెండు గంటల పాటు స్వామి కళ్యాణాన్ని నిర్వహించారు, ఆలయ ప్రధాన అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంత చార్యుల ఆధ్వర్యంలో కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు, అనంతరం స్వామివారికి



ఒడిబియ్యాన్ని సమర్పించారు, స్థానిక ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులతో పాటు కరీంనగర్ సిరిసిల్ల వేములవాడ పట్టణాల ప్రాంతాల భక్తులు తరలివచ్చారు. స్వామివారికి పట్టు వస్త్రాలను కాసర్ల సురేఖ, రాజేశ్వర్ రెడ్డి దంపతులు సమర్పించారు,ఆలయ కమిటీ చైర్మన్ కొండ లక్ష్మణ్ సత్తవ్వ మాజీ సర్పంచ్ దంపతులు గడ్డం పద్మతిరుపతిరెడ్డి తలంబ్రాలు ఒడి బియ్యాన్ని సమర్పించారు, స్వామి కళ్యాణానికి విచ్చేసిన భక్తులు మాజీ సర్పంచ్ గడ్డం పద్మ తిరుపతిరెడ్డి దంపతులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్, మోకిలే విజేందర్, అంబాల శ్రీకాంత్, తీపిరెడ్డి మనోహర్ రెడ్డి, చిర్రం తిరుపతి, ముస్కు ముకుంద రెడ్డి, పొద్దుపొడుపు లింగారెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, ఎస్సై అంజయ్య ఆలయ కమిటీ అధ్యక్షులు కొండ లక్ష్మణ్,ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ఏనుగుల లచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ కటకం మల్లేశం, కోశాధికారి తిరుపతిరెడ్డి , వీడిసి మాజీ అధ్యక్షులు కటుకం చంద్రయ్య, ముస్కు పద్మ మల్లారెడ్డి, మల్యాల గంగ నర్సయ్య, లింగంపల్లి బాబు తదితరులు పాల్గొ న్నారు.దేవాలయంలో ప్రముఖుల పూజలు బండపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం సందంభంగా స్వామివారిని టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, వేముల వాడ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, టిఆర్ఎస్ పార్టీ పార్టీ మండల అధ్యక్షుడు మేకల ఎల్లయ్య, చిలుక అంజిబాబు తదితరులు దర్శించుకున్నారు, అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నాయకులను ఘనంగా సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

# వేములవాడ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడలోని నందీశ్వర ఫంక్షన్ హాల్లో వైష్ణవి డిగ్రీ కళాశాల యొక్క 20112014 సంవత్సరాలకు చెందిన డిగ్రీ విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు తమకు చదువు చెప్పిన గురువులను శాలువా మెమెంటో లతో సత్కరించి గౌరవించుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. విద్యార్థులు మాట్లాడుతూ తమకు గురువులు చెప్పినటువంటి చదువులు మంచి చెడులు వాటి వల్లనే మేము ఇంతటి అభివృద్ధి స్థాయికి వచ్చాము అన్నారు. ముఖ్య అతిథి గా హాజరు ఐన కళాశాల కరస్పాండెంట్ అయాచితుల జితేందర్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు సేవ చేయడమే లక్ష్యంగా తన తండ్రి ఆశయాలను సాధిస్తూ విద్యాసంస్థల నడుపుతూ పేద విద్యార్థులకు విద్యను అందించాలని ఉద్దేశంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. తమ సంస్థలో చదివినటువంటి విద్యార్థులు ఎందరో అత్యున్నత స్థాయికి వెళ్లి తాసిల్దార్లుగా ,కౌన్సిలర్లుగా ,అడ్వకేట్లుగా అభివృద్ధి పథంలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్లు ఒరగంటి విష్ణు, ఆరేపల్లి శ్రీనివాస్,ముదాం రాజు అధ్యాపకులు పద్మ,శారద, సీతారాములు, మధు,గంగరాజు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పరమేశ్వరి స్టోర్ ప్రారంభం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలోని పరమేశ్వరి స్టోర్ పునః ప్రారంభోత్సవం సంధర్బంగా మున్సిపల్ మాజీ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు తో కలిసి స్టోర్ ను ప్రారంభించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్టోర్ యజమానులు మోటూరి మధు మరియు దూస కృష్ణ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్టోర్ యజమానులు మాట్లాడుతూ వేములవాడ ప్రజలకు అన్ని రకాల వస్తువులు అందుబాటులో సరసమైన ధరలకు అందించడం ధ్యేయంగా స్టోర్ నీ ప్రారంభించడం జరిగిందని కష్టమర్ల ఆశీర్వాదం ఉండాలి అని వారు తెలియజేసారు.

# దాడికి పాల్పడ్డ భార్య, భర్తలపై కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన దొండపాటి సంపత్ రెడ్డి నిర్మించుకున్న గేటు పిల్లర్లను అదే గ్రామానికి చెందిన వరుసకు సోదరుడైన దొండపాటి భగవాన్ రెడ్డి అతని భార్య పద్మలు నానా బూతులు తిడుతూ పగలగొడుతుండగా ఎందుకు పగలకొడుతున్నావని ప్రశ్నించగా తన వెంట తెచ్చుకున్న గడ్డపార తో తల పై దాడి చేయగా రక్తగాయాలు అయినందున బాధితుడు సంపత్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

# విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయించాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.




వచ్చే ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయించాలని ఎబివిపి రాష్ట్ర నాయకుడు పూజాం కార్తీక్ డిమాండ్ చేశారు. కొనరావుపేట మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని, అధిక నిధులు కేటాయించి విద్యా రంగ అభివృద్ధికి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యా రంగంపై సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. గతసంవత్సరం బడ్జెట్లో కేవలం 7శాతం నిధులే కేటాయించిందని, వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదని అన్నారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12 నుంచి 13శాతం నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే ఈ బడ్జెట్లో విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి మండల కన్వీనర్ ఐట్టిరెడ్డి గణేష్, మండల సెక్రటరీ నాంధగిరి గణేష్, జాయింట్ సెక్రటరీ చేతైన్, చరణ్, అనుముల అభిషేక్, అభిషేక్, అభి తదితరులున్నారు.

# వేములవాడ వార్త

# యాసంగిలో ఆరుతడి పంటల దృష్టి సారించాలి

**జిల్లా వ్యవసాయ అధికారి అప్జల్ బేగం**

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగిలో పంట పొలాలను పరిశీస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి అప్జల్ బేగం. యాసంగిలో రైతులు ఆరుతడి పంటల దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారి అప్జల్ బేగం అన్నారు. బుధవారం రుద్రంగిమండలంలోని పంటలను జిల్లా వ్యవసాయ అధికారి ఆప్జల్ బేగం పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగిలోముందస్తుగా వరి పంటను నాటుకున్నట్లైతే వరిలో ఆఖరి దశలో నీటి ఎద్దడి నుండి కాపాడుకొని అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఆరుతడి పంటలు పండిస్తూఅధిక లాభాలు పొందుతున్న మానాల గ్రామానికి చెందిన రైతు జక్కు మహేష్ ను ఆదర్శంగా తీసుకొని ఇతర రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలుసాగు చేసుకొని తక్కువ నీటితో ఎక్కువ ఎకరాలు సాగు చేయవచ్చని సూచించారు. ఆరుతడి పంటలలో డ్రిప్, స్ప్రింక్లర్స్ని ఉపయోగించి నీటి వృధాను తగ్గించిరైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎఓ దుర్గరాజు, మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని, విస్తరణ అధికారులు జ్యోతి,వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని నిరసన

రుద్రంగి ప్రభాత వార్త:



పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రుద్రంగి మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మండఅధ్యక్షుడు దయ్యాల నారాయణ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ పూర్తి అయ్యే వరకు గ్రూప్ 1,2,3 ఫలితాలను నిలుపుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులుబుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణపై దేశ అత్యున్నన్యాయస్థానం సుప్రీం కోర్టు నుంచి వెలువడిన తీర్పును గౌరవిస్తున్నామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలన్నారు. ఏబీసీడీ వర్గీకరణ సాధించేవరకు పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు తర్రె లింగం, సభ్యులు వడ్లూరి పర్శయ్య, దాసరి గంగారాజం,బాబు, మురళి, పెద్దులు, దాసు, గంగారాం, రమేష్, ప్రసాద్, గంగారెడ్డి, తిరుపతి, మల్లయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములు

### కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూములను కాపాడాలి

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణంలో గిరిజన కళాశాల ఎదురుగా ఉన్న, పోచమ్మ గుడి వెనకాల ఉన్న ప్రభుత్వ భూమి కబ్జా గురయ్యే ప్రయత్నం జరుగుతుంది. సిపిఎం పార్టీ బృందం బుధవారం ఇట్టి భూమి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంథని మునిసిపల్ పరిధిలోని ప్రభుత్వ భూములు రోజురోజుకు కబ్జాకు గురవుతున్నాయి. మంథని శివార్ తో పాటు ఏక్లాస్ పూర్ ,అంగులూర్ తో ఇంకా ప్రభుత్వ భూములు ఉన్న శివారులో ఈ భూములు కబ్జా గురవుతున్నాయి. ముఖ్యంగా పోచమ్మ గుడి వెనకాల ఉన్న ప్రభుత్వ భూమినీ అనుకొని ఉన్న చుట్టు ప్రక్కల వారు కబ్జా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. కోట్లాది రూపాయలు విలువచేసే భూములు అన్యాక్రాంతమవుతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. మంథని ప్రాంతంలో పుట్టినటువంటి వారికి సొంత ఇల్లు లేకపోవడం విచారకరమని వేలాది కుటుంబాలు అద్దె కిరాయి ఇళ్లలో ఉంటూ ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారిన కూడా పేదవాడి సొంతింటి కల నెరవేరడం లేదని విమర్శించారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి మంథనిలో ఉన్న ప్రభుత్వ భూములు అన్నిటినీ పరిశీలించి భూముల చుట్టూ హద్దులు వేసి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలి. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను కలుపుకొని ఈ ప్రభుత్వ భూములలో ఈ గుడిసెలు వేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, నాయకులు ఆర్ల సందీప్,బావు రవి,మంథని లింగయ్య ఉన్నారు.

# రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం

### - కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

ముత్తారం, ప్రభాతవార్త.



రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించి పంటలను కాపాడుతామని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముత్తారం మండలానికి చెందిన కొంత మంది బిఆర్ఎస్ నాయకులు సాగునీటి విషయంలో అనవసరపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి శ్రీపాద 2 టిఎంసి ప్రాజెక్ట్‌ను పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. 2008లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి, అప్పటి స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు ఆలోచన విధానాల మేరకు ప్రస్తుత మంత్రి శ్రీధర్‌బాబు శ్రీపాద 2 టిఎంసి ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేసి, పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తున్న ఘనత మంత్రి శ్రీధర్‌బాబుకే దక్కిందని అన్నారు. సాగునీటి విషయంలో మంత్రి శ్రీధర్‌బాబుకు వివరించగా, అధికారులకు ఆదేశాలు ఇచ్చి రైతులకు నీరు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మద్దెల రాజయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, నాయకులు చొప్పరి సంపత్, డాక్టర్ ప్రభాకర్, కోల విజయ్ గౌడ్, పీక శంకర్ తదితరులున్నారు.

## డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం హర్షణీయం

### - మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు

### - బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి మానేరు బ్రిడ్జీ నుంచి భూపాలపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.33.70కోట్ల నిధులు మంజూరు చేయడం హర్షణీయమని కాంగ్రెస్ బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో రోడ్డుకు నిధులు మంజూరు కాగా, ఫారెస్ట్ క్లియరెన్స్ లేక రోడ్డు నిర్మాణానికి అడ్డంకి ఏర్పడిందని, ప్రస్తుతం మంత్రి శ్రీధర్‌బాబు ఈ రోడ్డు నిర్మాణం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రభుత్వం ద్వారా ఫారెస్ట్ క్లియరెన్స్ జీవో నెంబర్ 113 ద్వారా నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఖమ్మంపల్లి నుంచి భూపాలపల్లి వరకు వయా తాడిచర్ల మీదుగా 42 కిలోమీటర్ల దూరం ఉండగా, ఈ రోడ్డు నిర్మాణంతో 18 కిలోమీటర్ల నుంచి 20 కిలోమీటర్లలోపే చేరుకోవచ్చని తెలిపారు. నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబుకు మండల ప్రజల పక్షాన, ఖమ్మంపల్లి ప్రజల పక్షాన బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో అరెస్ట్‌ల పర్వం

కొనరావుపేట, ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రభుత్వంలో అరెస్ట్‌ల పర్వం కొనసాగుతుందని బిఆర్ఎస్ మహిళా విభాగం పక్షాన మండల అధ్యక్షురాలు చీటీ సంధ్య ఖండించారు. కొనరావుపేట మండల కేంద్రంలో బుధవారం ఆమె మాట్లాడారు. ఒక మహిళ జర్నలిస్టును బుధవారం సుమారు 5గంటల సమయంలో అరెస్ట్ చేయడం జరిగిందని, ఒక రైతు తనకు రైతు బంధు రాలేదని చెప్పిన వీడియోను తన యూట్యూబ్ ఛానల్‌లో ప్రసారం చేసినందుకు జర్నలిస్టు రేవతిని, ఆమె ఛానల్‌లో పని చేస్తున్న మరో జర్నలిస్ట్ తన్విని అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ కాకరకాయల మంజుల, బిఆర్ఎస్ నాయకురాలు నేరెళ్ల జ్యోతి ఉన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### బేగంపేటలో మంథని సీఐ అవగాహన సదస్సు

రామగిరి ప్రభాతవార్త:



గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని రామగిరి మండలంలోని బేగంపేటలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మంథని సిఐ రాజు హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా శాంతి భద్రతలకు ఆటంకం కల్పిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని సూచించారు. మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని ఎవరైనా ఫోన్ లో మీ ఓటీపీలు లేదా ఎకౌంటు నంబర్ చెప్పండనే కాల్స్ కు స్పందించవద్దని సైబర్ మాయగాల్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బేగంపేటలో గంజాయి,మత్తు పదార్థాలు, గుడుంబా అమ్మినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి అని, వాహన సంబంధిత పత్రాలు లేకుంటే ఫైన్ వేసి వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. గ్రామాల్లో పోలీస్ నిరంతరం నిఘా ఉంచి పర్యవేక్షి స్తున్నామని సిఐ రాజు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ దివ్య, కానిస్టేబుల్ శరత్,సిబ్బంది పాల్గొన్నారు.



# మంథని వార్త

## పారిశుధ్య కార్యక్రమాన్ని తనిఖీ చేసిన మంథని డిఎల్పిఓ

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని బుధవారం మంథని డిఎల్పిఓ సతీష్ కుమార్ తనిఖీ చేశారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో ప్రతి గ్రామము విజిబుల్ క్లీనింగ్ ఉండాలని కంపోస్ట్ షెడ్డు వాడుకలోకి తీసుకురావాలని వాటర్ సమస్యలు ఏక్కడ కూడా రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## గుంజపడుగు పాఠశాలలో ట్విన్నింగ్ అఫ్ స్కూల్స్ కార్యక్రమం

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలోని గుంజపడుగు జిల్లా పరిషత్ హై స్కూల్ లో బుధవారం ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ లో భాగంగా అప్పర్ ప్రైమరీ స్కూల్ చిల్లపల్లి, ఉప్పట్ల,అక్కేపల్లి,పాఠశాలల విద్యార్థులు ట్విన్నింగ్ అఫ్ స్కూల్స్ లో గుంజపడుగు పాటశాలను సందర్శించారు. సమీపం లోని అభివృద్ధి చెందిన మరొక ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అక్కడి లైబ్రరి,సైన్స్ ల్యాబ్,డిజిటల్ తరగతి గది బోధన,ఆటస్థలం పరిశీలించి తమ జ్ఞానాన్ని వృద్ధి చెందించుకోవడ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ్మ అన్నారు . పాఠశాలను సందర్శించి ఎంతో ఉత్సాహంగా అనేక విషయాలు నేర్చుకొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శివలీల,సురేష్,నరేష్ ,సదానందం,శిరీష,సంగీత,స్వామి, రవి,విజయలక్ష్మి ్మ, భూమయ్య,సతీష్ రెడ్డి, స్వామి,నరేందర్,సమ్మయ్యలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాత ధ్వజస్తంభ ప్రతిష్ట

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని అజ్మీర తండా గ్రామ పంచాయతీ పరిధిలో సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్, జగదాంబ మాత దేవాలయంలో అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్టా పనను గురువారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభ ప్రతిష్టా పనకు సహకరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైవ్ రాష్ట్ర ఇన్‌ఛార్జి బానోత్ నరేష్ నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ మోహన్ నాయక్, టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మదన్ నాయక్,కిషన్ నాయక్, ప్రవీణ్ నాయక్, అమృత్ లాల్, సంతోష్ నాయక్, వినోద్ నాయక్ తదితరులున్నారు.

# గల్ఫ్ బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది

తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ
చైర్మన్, మాజీ ఎమ్మెల్యే,ఈరవత్రి అనిల్ ,
తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్
ఆడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గల్ఫ్ లో మృతి చెందిన గల్ఫ్ బాధితులకు అండగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలుస్తుందన్నా అంటూ... తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే,ఈరవత్రి అనిల్ గల్ఫ్ బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు. జగిత్యాల నియోజకవర్గం బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంకు చెందిన ఇద్దరు గల్ఫ్ బాధిత కుటుంబాలను రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ బుధవారం ప్రాంతంలో ఆ గ్రామంకు వెళ్లి, కలిసి పరామర్శించారు. గ్రామానికి చెందిన బండ్ర రాజశేఖర్, దుబాయ్ లో ఏప్రిల్ 2024 లో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.మరో బాధితుడు గొట్ల కొమురయ్య మృతి చెందాడు. ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ బాధిత కుటుంబాలకు నష్టపరిహారంను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు గత వారం నియోజకవర్గంలోని కొల్వాయిలోని ఇద్దరు గల్ఫ్ బాధిత కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున మంజూరయ్యింది. ఈ సందర్భంలో ఒక కార్యక్రమం లో పాల్గొనడానికి కొల్వాయి గ్రామంకు వచ్చిన ఆయన ఇరువురు గల్ఫ్ బాధిత కుటుంబాల ఇండ్లకు వెళ్లి పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని, మంజూరైనా సొమ్ము రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా అందజేస్తారని, ఇచ్చిన



హామీ నిలబెట్టుకుంటారని అన్నారు.వీరి వెంట బాల్కొండ మండల ప్రెసిడెంట్ వెంకట్ గౌడ్ నిజాంబాద్ సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు గుర్రు రాజేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకటి రవి, పిఎసిఎస్ చైర్మన్ నవీన్ రావ్, మాజీ ఎంపిటిసి రంగు లక్ష్మణ్, రామకృష్ణ గంగాధర్, వేరే అశోక్, కుంభాల రాజు, నాయకులు, బాధిత కుటుంబీకులు, ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## ప్రభుత్వ,పాఠశాలలో విద్యార్థుల ఎఫ్,ఎల్,ఎన్ సామర్థ్యాలను పరిశీలించిన పరిశీలకురాలు

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండలంలోని గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ప్రాథమిక అక్షరాస్యత,సంఖ్యా, సామర్థ్యాలను,ఎఫ్ఎల్ఎన్ పరిశీలకురాలు రోహిణి పరిశీలించారు,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసనలో నాణ్యత స్థాయి పరీక్షి ంచి నిర్ధారించే నిమిత్తము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫౌండేషనల్ లిటరసీ న్యూమరసీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని మండలాలలో ఎంపిక చేసిన కొన్ని పాఠశాలల్లో రెండవ తరగతి విద్యార్థుల విద్యా నాణ్యతను పరీక్షి ంచే నిమిత్తం అసెస్మెంట్ బాధ్యులను ఆయా పాఠశాలలకు పంపించి ప్రతి విద్యార్థికి నిర్దేశించిన ప్రశ్నావళిని అనుసరించి వారి విద్యా అభ్యసన స్థాయిని అంచనా వేయడం జరిగింది.రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన కొన్ని పాఠశాలల్లో జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలానికి చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గుల్లకోటను ఎంపిక చేయడం జరిగింది.అందులో భాగంగా మార్చి 10,11,12, తేదీలలో ప్రాథమిక పాఠశాల గుల్లకోట విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను (ఎఫ్ఎల్ఎన్) ఫౌండేషనల్ లిటరసీ ,న్యూమరసి,పరిశీలకురాలు రోహిణి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి,రెండవ తరగతి ఉపాధ్యాయులు ప్రశాంత్,రమాదేవి పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణం ప్రారంభం

గొల్లపల్లి ప్రభాతవార్త :



వెనుగుమట్ల , బొంకూర్ గ్రామాల పొలిమేరలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి. గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల, బొంకూర్ గ్రామ సరిహద్దులో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి నిత్యం భక్తులు వస్తుంటారు ఆలయానికి వెళ్లే దారి బాగా లేకపోవడంతో గత సంవత్సరం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సీసీ రోడ్డు వేయిస్తాన ని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చేపించారు.బుధవారం రోజున సిసి రోడ్డు నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యులు,ఇరు గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, గొల్లపల్లి మాజీ సర్పంచ్ నిశాంత్ రెడ్డి బుధవారం కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు ఇరు గ్రామాల ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోదేవస్థానం చైర్మన్ రామ్ గోపాల్ రెడ్డి ,ధర్మకర్తలు ఎల్లాల లింగారెడ్డి, సతీష్ గౌడ్, బొంకూర్ ఉపసర్పంచ్ అవునూరి శ్రీధర్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూటూరి అనుష సతీష్ గౌడ్, రాజేశ్వర్ రావు, రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,దేవేందర్ గౌడ్, స్వామి,విక్రమ్ రెడ్డి, తిరుపతి గౌడ్, నంద గౌడ్ ,సాగర్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివ భక్త మార్కండేయ నూతన ఆలయ కమిటీ ఏర్పాటు,చైర్మన్ గా గాజుల జనార్ధన్

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని కొత్తపేట గ్రామంలో పద్మ శాలి సంక్షేమ సంఘం సమక్షంలో శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయం లో నూతన ఆలయ కమిటీ వేయడం జరిగింది, ఆలయ కమిటీ చైర్మన్ గా గాజుల జనార్దన్, వైస్ చైర్మన్ లుగా బూట్ల రాజేందర్,దాసరి తిరుమల్ ,ప్రధాన కార్యదర్శిగా గుండేటి మధు, కోశాధికారిగా దాసరి సంతోష్, కార్యదర్శి నడిమెట్ల సత్తయ్య ,ప్రచార కార్యదర్శి గుండేటి విజయ్ .ముఖ్య సలహాదారులుగా దాసరి భూమయ్య,గాజుల శివలింగం, సామల రంగయ్య,బొప్పు మహేందర్ లను ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అవసరమైన అన్ని ఏర్పాట్లు అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేయడానికి మరింత కృషి చేస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంక్షేమ సంఘం సభ్యులు ,పాల్గొన్నారు .

## లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలక మండలి నియామకం

ధర్మపురి-ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.13 మంది పాలక మండలి సభ్యులను నియమిస్తూ అధికారులు జి ఓ నం 76 ను జారీ చేశారు. ఎదులపురం మహేందర్, బాదినేని వెంకటేష్, బొల్లారం పోషన్న, గుడ్ల రవీందర్, జక్కు రవీందర్, కొమురెల్లి పవన్ కుమార్ , మందుల్ల మల్లేష్, నేదునూరి శ్రీధర్ ,రాపర్తి సాయికిరణ్, సంబెట తిరుపతి, స్తంభం కాడి గణేష్ కుమార్, ఒజ్జల సౌజన్య , అవ్వ సుధాకర్ లు నియామకం కాగా, ఏడాది పాటు ఇట్టి పాలకమండలి కొనసాగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ సందర్భంగా తమ నియమాకానికి సహకరించిన ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు సదరు పాలకమండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం గురువారం ఉదయం 10.00 గం.కు ఉంటుందని దేవస్థానం ఈవో శ్రీనివాస్ తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పంపిణీ

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష పాడ్స్ ,పెన్నులను అందజేశారు. ఎండపల్లి మండల కేంద్రం పరిసర ప్రాంత గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామ వాస్తవ్యులు సామాజిక సేవకులు విద్యాభిమాని సబ్బ రవి పరీక్ష ప్యాడ్స్ పెన్నులను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై ఉమాసాగర్ హాజరై రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థుల్లు ప్రతిభ కనబరిచి మెరుగైన ఫలితాలు సాధించాలని .తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## నృసింహాలయంలో ప్రత్యేక పూజలు

ధర్మపురి ప్రభాతవార్త:



బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో బుధవారం అర్చకులు, వేద పండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయంలో అభిషేకం, హారతి, హోమం తదితర పూజలు నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో దేవాలయంలో భక్తుల సందడి కనిపించింది. క్యూలైన్ల ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. సాయంత్రం వేళలో దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు దేవాలయంలో భక్తుల రద్దీ కనిపించింది.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

గొల్లపల్లి ప్రభాతవార్త :

ప్రమాదవశాత్తు వ్యవసాయ బావి ఒడ్డు కూలి కాలు జారి బావిలో పడి మృతి చెందిన సంఘటన గొల్లపల్లి మండలంలో చోటుచేసుకుంది. గొల్లపల్లి ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వేనుగుమట్ల గ్రామానికి చెందిన బండారి లక్ష్మణ్ (46) ఉపాధి నిమిత్తం కువైట్ దేశం వెళుతుంటాడు.గత కొద్ది రోజుల క్రితం సెలవుల్లో ఇంటికి రాగా గ్రామంలో ఉన్న పొలానికి నీరు పెట్టడానికి బుధవారం ఉదయం 6 గంటలకు వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. మోటార్ స్విచ్ ఆన్ చేయగా మోటార్ నుండి నీరు రాకపోవడంతో పైపులలో నీళ్ల పోయడానికి చేదతో కట్టిన బకెట్ను బావి ఒడ్డున ఉండి బావిలోకి వేయగా ప్రమాదవశాత్తు బావి దరి కూలి కాలుజారి బావిలో పడి మరణించినాడని భార్య గంగవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

# అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**-ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**-పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సుల్తానాబాద్ పట్టణంలో విస్తృతంగా పర్యటించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా పరిషత్ హై స్కూల్, ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణంలో 1036 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం ఆమోదించడం జరిగిందని, వీరిని ఫాలో అప్ చేస్తూ మార్చి 31 లోగా ఫీజు చెల్లించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. మార్చి 31 లోపు పూర్తి స్థాయిలో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించినట్లయితే 25 రిబెట్ లభిస్తుందని, పట్టణంలోని వార్డు అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి ప్రతి ఒక్క దరఖాస్తుదారుడికి ఫోన్ చేసి తప్పనిసరిగా మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో జరుగుతున్న అదనపు తరగతుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు నిర్వహించాలని, ఎమర్జెన్సీ కేసులు ఉంటే కరీంనగర్ లేదా పెద్దపల్లి ఆసుపత్రులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జనరల్ ఓపి సంఖ్య పెరిగేలా చూడాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుధ్య నిర్వహణ ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను పరిశీలించి నిర్వహకులతో క్యాంటీన్ నిర్వహిస్తున్న తీరు మరియు క్యాంటీన్ సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్, మండల విద్యాశాఖ అధికారి రాజయ్య, హెడ్మాస్టర్ శారద, ఆర్.ఎం.ఓ డాక్టర్ మహేందర్, వైద్యాధికారులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరూ ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి**
**విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

తంగళ్లపల్లి, మార్చి 12, ప్రభాతవార్త:
జిల్లాలోని అర్హులందరూ ఎల్ ఆర్ ఎస్ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పిలుపు నిచ్చారు. తంగళ్లపల్లి మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రజాపాలన కౌంటర్ ను పరిశీలించి, ఎన్ని అప్లికేషన్లు వచ్చాయి? వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీ ఫైబర్ సర్వర్ రూం ను పరిశీలించి, మండలంలో ఇంటి, ఇతర పన్నుల వసూలు పై ఆరా తీశారు. మండలంలో భూముల క్రమబద్ధీకరణకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ? వాటి లో ఎన్ని అప్రూవ్ అయ్యాయని ఎంపీడీఓ లక్ష్మీ నారాయణను ఆరా తీయగా, మొత్తం 2893 దరఖాస్తులు అప్రూవ్ అయ్యాయని కలెక్టర్ దృష్టికి ఎంపీడీఓ తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కలిపించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారులకు పిలుపు ఇచ్చారు. ప్రతి దరఖాస్తు దారుడికి ప్రభుత్వం కల్పిం చిన అవకాశాన్ని నేరుగా.. వారు అందుబాటులో లేకపోతే ఫోన్ ద్వారా సంప్రదించాలని అధికారులు, సిబ్బంది సూచించారు. ఇంటి, ఇతర పన్నులను సకాలంలో చెల్లించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీ నారాయణ, ఎంపీఓ మీర్జా తదితరులు పాల్గొ న్నారు. పరిసరాలు శుభ్రంగా ఉండాలి.. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఓపీ, ఇతర రిజిస్టర్లు పరిశీలించారు. మందులు ఇచ్చే గది, ల్యాబ్ తనిఖీ చేసి, మందులు, వ్యాక్సిన్ ల పై ఆరా తీశారు. ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ దవాఖానలోనే ప్రసవాలు అయ్యేలా చూడాలని పేర్కొన్నారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉండాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ వైద్యురాలు చంద్రికా



రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు. మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలి.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్లలోని టీజీఆర్ఎస్ (గర్ల్స్) విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు రాగి జావ ఇస్తుండగా పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలను సిద్ధం చేస్తున్నారని ప్రిన్సిపాల్ రాధను ఆరా తీయగా, బగార అన్నం, ఆలు గడ్డ కూర, టమాటా, ఉడికించిన గుడ్డు సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు.

# పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి

**అల్పాహారం పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్**

కరీంనగర్, ప్రభాతవార్త:



విద్యార్థులు శ్రద్ధతో చదివి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలాజీ సేవాసమితి ఆధ్వ ర్యంలో కరీంనగర్ లోని 20 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 700 మంది పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ సంస్థ సేవలు అభినందనీ యమన్నారు. సమయా భావం వల్ల పదో తరగతి విద్యార్థులు ఇంటి నుండి ఏమీ తినకుండా పాఠశాలకు వస్తారని, ఈ



అల్పాహారం తీసుకోవడం వల్ల వారు చదువుపై ఎక్కువ శ్రద్ధ పెట్టే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం వల్ల తల్లిదండ్రులకు నమ్మకం పెరిగిందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలోనూ ఈ సేవలు విస్తరింప చేయాలని సేవాసమితి సభ్యులను కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ అల్పా హారం తిన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రాజేందర్, బాలాజీ సేవా సమితి అధ్యక్షుడు ప్రసాద్ పాల్గొన్నారు.

# రాజన్న దర్శనానికి లేడీ అఘోరి

**-అడ్డుకున్న పోలీసులు**
**-గంటసేపు ఉద్రిక్త వాతావరణం**
**-నానా హంగామా చేసిన అగోరి**
**-అదుపులోకి తీసుకొని హైదరాబాద్ కు తరలించిన పోలీసులు**

తంగళ్ళపల్లి, మార్చి 12, ప్రభాతవార్త:





వేములవాడ రాజన్న దర్శనానికి వస్తున్న అఘోరిని పోలీసులు రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లేళ్ళ సరిహద్దు వద్ద అడ్డుకున్నారు. దీంతో అఘోరి పోలీసులతో తీవ్ర వాగ్వివాదానికి దిగింది. కారు దిగేందుకు అగోరి యత్నించగా దిగనివ్వకుండా పోలీసులు అడ్డుపడడంతో బ్లేడుతో ఆత్మహత్యాయత్నానికి యత్నించింది. పోలీసులు నిలువరిస్తున్న వినకుండా దుర్భాషలాడుతూ నానా హంగామా సృష్టించి హల్చల్ చేసింది. భారీ ఉద్రిక్తత మధ్య కారును నిలువరించడానికి పోలీసులు ప్రయత్నించగా కారును స్టార్ట్ చేసుకొని ముందుకు తీయడంతో కారును పోలీసులు అడ్డుకొనే ప్రయత్నంలో అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఎంత చెప్పినా అగోరి వికపోవడంతో పోలీసులు చేసేదేమీ లేక టోషన్ వాహనంతో కారును తరలించే ప్రయత్నం చేయగా కారుతో మరోసారి బీభత్సం సృష్టించింది. కారు దిగి పోలీసులతో వాగ్వాదంతో బయటకు వచ్చిన అగోరిని పోలీస్ బస్సులో ఎక్కించి హైదరాబాద్ వైపు తరలించారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## కమాండెంట్ మృతి బాధాకరం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:
సిరిసిల్ల బెటాలియన్ కమాండెంట్ తోట గంగారాం మృతి పట్ల ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేశారు.. పోలీసు శాఖకు అత్యున్నత సేవలందిస్తున్న గంగారాం మృతి చెందడం బాధాకరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలన్నారు.. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పాత బంగ్లాకు కొత్త నిర్మాణ అనుమతులు

**అధికారులపై చర్యలకై కలెక్టర్‌కు ఫిర్యాదు**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



గత పది ఏండ్ల క్రిందనే మున్సిపల్ అనుమతులు లేకుండానే మూడు అంతస్తుల భవనం నిర్మించారని దీనికి ఈ నెల మార్చి 1న కొత్తగా నిర్మాణం కోసం అనుమతులు ఇచ్చారని చర్యలు తీసు కోవాలని చిగుర్ల భగ వాన్ రాజ్ అనే యువ కుడు జిల్లా కలెక్టర్ కు బుధవారం ఇచ్చిన ఫిర్యాదు లో కోరారు. ధర్మపురి రోడ్డులో 1వార్డులో సర్వే నెం. 62 లో ఏనుగుల రాజమల్లయ్య అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు మునిసిపల్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే 10సంవత్సరాల క్రితమే మూడు అంతస్తుల భవనాన్ని ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండానే నిర్మించారని పేర్కొన్నారు. ఆనాటి నుంచి ఈ మూడు అంతస్తులో కుటుంబాలు, దుకాణాలు నడుస్తున్నాయని, ఇదివరకే నిర్మించి ఉన్న భవనానికి ఈ నెల మార్చి 1 న నూతన భవన నిర్మాణ అనుమతులను జగిత్యాల మున్సిపల్ ఇచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని మోసం చేసి, రోడ్డును ఆక్రమించిన రాజమల్లయ్య పై అవినీతి కి పాల్పడిన మున్సిపల్ అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని భగవాన్ రాజ్ కలెక్టర్ ను కోరారు.